# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | గురువారం, 21 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 168 | పేజీలు 08 | వెల : 6/-




## తప్పుల తడకగా

# ఆర్థిక శ్వేతపత్రం

**హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలి**

**గత ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఈ ధోరణి**

**రాజకీయ కక్ష వద్దు..అభివృద్ధి కక్ష్యలో వెళ్దాం**

**దివాళా..దివాళా అంటే పెట్టుబడులు వస్తాయా?**

**ప్రభుత్వ చర్యలతో తెలంగాణ విశ్వసనీయత దెబ్బతింటుంది**

**: తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు-శ్వేతపత్రంపై లఘుచర్చలో హరీశ్‌రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం తప్పుల తడకగా ఉంది. గత ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ధోరణితోనే దీన్ని ప్రవేశపెట్టినట్టు కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా చితికి పోయిందనీ, దివాళా..దివాళా అంటే పెట్టుబడులు వస్తాయా? ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే రాష్ట్ర విశ్వసనీయత దెబ్బతింటుంది. గడచిన తొమ్మిదిన్నరేండ్ల జమా ఖర్చులపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలి. దాన్ని ఎదుర్కొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ప్రభుత్వానికి రాజకీయ కక్ష వద్దు..అభివృద్ధి కక్ష్యలో ముందుకెళ్దాం" అని భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) సభ్యులు, మాజీ మంత్రి టీ హరీశ్‌రావు అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో 'తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు-శ్వేతపత్రం' అనే అంశంపై జరిగిన లఘుచర్చలో ఆయన మాట్లాడారు. "శ్వేతపత్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యయం- తెలంగాణ వాటా కింద 1956-57 నుంచి 2013-14 వరకు 41.68 శాతం ఖర్చు చేసినట్టు గంపగుత్త లెక్క తీశారు. ఈ లెక్కలన్నీ శుద్ధ తప్పు" అని కొట్టిపారేశారు. అవసరమనుకుంటే దీనిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అధికారులపై నమ్మకం లేక సీఎం గురువుగారి (చంద్రబాబు నాయుడు) దగ్గర పనిచేసి సస్పెండ్ అయిన రిటైర్డ్, ఏపీ అధికారులతో దీన్ని తయారు చేయించారని ఆరోపించారు. సభ అనుమతిస్తే పేర్లు కూడా బయటపెడుతామని చెప్పారు. పదేండ్లలో చాలా రంగాల్లో తెలంగాణ ప్రగతి సాధించిందనీ, దాన్ని రిపోర్టులో ఎక్కడా చూపించలేదని విమర్శించారు. ఎవరైనా అప్పులను డెడ్ టు జీఎస్‌డీపీ రేషియోలో చూస్తారనీ, శ్వేతపత్రంలో మాత్రం

మిగతా 7లో..

# అప్పుల కుప్ప

**రాష్ట్రం ఏర్పడే నాటికి ఉన్న రుణం**

**రూ.72,658 కోట్లే**

**రుణభారం పెరిగినా మౌలిక సదుపాయాల కల్పన జరగలేదు**

**ఐదు కార్పొరేషన్లకే 95 శాతం రుణాలు**

**చెల్లించే వడ్డీ రేటు 8.93 శాతం నుంచి 10.49 శాతం**

**అధిక వడ్డీతో ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం**

**శ్వేతపత్రంలో వెల్లడించిన ప్రభుత్వం**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత పదేండ్ల బీఆర్‌ఎస్ సర్కార్.. రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి, తమ చేతికి అప్పగించిందని నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఆవేదన వ్యక్తం చేసింది. తెలంగాణ ఏర్పడే నాటికి ఉన్న అప్పు కేవలం రూ. 72,658 కోట్లేనని తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర రుణం రూ.3,89,679 కోట్లకు చేరుతుందని అంచనా వేశారని పేర్కొంది. ప్రభుత్వం హామీనిచ్చిన ఎస్‌వీపీల రుణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే వాస్తవ రుణం రూ. 5,16,881 కోట్లవుతుందని వివరించింది. ప్రభుత్వం హామీనిచ్చిన రుణాలను కూడా కలుపుకుంటే మొత్తం రుణభారం రూ.6,12,343 కోట్లకు చేరుతుందని వెల్లడించింది. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శ్వేతపత్రం పేరిట బుధవారం శాసనసభలో ప్రభుత్వం ఒక నివేదికను ప్రవేశపెట్టింది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో 19 56 నుంచి తెలంగాణ ప్రాంతానికి చేసిన ఖర్చులను అందులో వివరించారు. ఖర్చు చేసిన వనరుల నుంచి సృష్టించిన ఆస్తుల జాబితాను కూడా పొందుపరిచారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి రాష్ట్ర వృద్ధికి ఆదాయ వనరులు, రుణ స్థితిని ఇతర రాష్ట్రాలతో పోల్చుతూ కొన్ని అంశాలను వివరించారు. గత పదేండ్ల కాలంలో రుణ భారం విపరీతంగా పెరిగిన

మిగతా 7లో..

# చేనేతకు చేయూతనిస్తా

**భారతీయ సాంస్కృతి లో భాగమైన చేనేత కళలు మన సంస్కృతిలో భాగం.**

**శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు చేనేత రంగంలో కొత్త ఒరవడి తెచ్చిన ఘనత భూదాన్ ఫోచంపల్లిదే**

**ప్రపంచ స్థాయిలోని ఫ్యాషన్ డిజైన్ రంగాలలో పోచంపల్లి ఘనత సాధించింది**

**ప్రపంచ పర్యాటక రంగంలో 2021 సంవత్సరంలో పోచంపల్లి పర్యాటక గ్రామంగా గుర్తించటం**

**అభినందనీయం**

**భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



భారతీయ సంస్కృతి పరంపర పరిరక్షణను, సాంప్రదాయ చేనేత కళలు ప్రాచీన భారతీయ సాంస్కృతిలో భాగమని, ఈ నేపథ్యంలో దేశ సాంస్కృతి, సాంప్రదాయ,వారసత్వంగా కొనసాగించడం నేటి ఆధునిక యుగంలో ఎంతో అవసరమని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. చేనేత రంగంలో జరుగుతున్న కృషి గొప్పదని, చేనేత కళలను మరొకరి అందించడం అభినందనీయమని భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము వెల్లడించారు. శీతకాలం విడిదిలో భాగంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా చారిత్రాత్మక నేపథ్యం కలిగిన భూదాన్ పోచంపల్లిని అధికారికంగా సందర్శించేందుకు వచ్చిన భారత రాష్ట్రపతికి హెలిపాడ్ వద్ద రాష్ట్ర వ్యవసాయ, మార్కెట్టింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖల మంత్రి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కేంద్ర జవులి శాఖ కార్యదర్శి రచన షా, రాష్ట్ర చేనేత శాఖ కార్యదర్శి అలుగు వర్షిణ,

మిగతా 8లో..

## మేడిగడ్డపై తప్పనిసరిగా విచారిస్తాం

# బాధ్యులను శిక్షిస్తాం

**అసెంబ్లీ ఆర్థిక శ్వేతపత్రంపై చర్చలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**వందరోజులు ఆగలేరా ? :బీజేపీకి శ్రీధర్‌బాబు, పొన్నం చురకలు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజీ పగుళ్లపై తప్పకుండా విచారణ చేస్తామని రాష్ట్ర భారీనీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. బాధ్యులకు తప్పకుండా శిక్షపడుతుందని చెప్పారు. లక్ష కోట్లు ఖర్చుపెట్టి సృష్టించింది కొత్త ఆయకట్టు కేవలం లక్ష ఎకరాలేనా ? ఇది ఏమైనా న్యాయబద్ధంగా ఉందా ? అందుకే బాధ్యులపై తప్పకుండా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. పాలమూరు-రంగారెడ్డిలో రూ. 25 వేల కోట్లు వ్యయం చేసినా కొత్త ఆయకట్టును సృష్టించలేదన్నారు. అలాగే సీతారామ ప్రాజెక్టు పరిస్థితీ అంతేనని వ్యాఖ్యానించారు. బుధవారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక పరిస్థితుల శ్వేతపత్రంపై చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ జోక్యం చేసుకుంటూ పౌరసరఫరాల శాఖ సైతం రూ. 56 వేల కోట్ల అప్పుల్లో

మిగతా 7లో..

# రైతు బంధు కోసం ఎదురుచూపులు..

**యాసంగి సీజన్ ప్రారంభమైన అందని పెట్టుబడి సాయం**

**వారం గడిచిన జమ కాని పైకం**

**పాలిచ్చే బర్రెను అమ్మి దున్నపోతును కొన్నట్టుంది**

**రైతుబంధుపై కమ్ముకున్న నీలి నీడలు**

**ఇలాగైతే రైతుబంధు పూర్తయ్యేది ఎప్పటికీ**

**ఆందోళనలో రైతులు**

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్




రాష్ట్రంలోని రైతులు రబీ సీజన్ పెట్టుబడి సాయం రైతుబంధు కోసం ఎదురుచూస్తున్నారు. యాసంగి సీజన్ ప్రారంభమై అన్నదాతలు సాగుకు సిద్ధమయ్యారు. రైతుబంధు సాయం అందితే పెట్టుబడులకు అవసరమవుతాయని రైతులు ఎదురుచూస్తున్నారు. యాసంగి సీజన్ రైతుబంధు ప్రారంభమై వారం గడిచిన ఎకరాం వరకు కూడా ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో పడకపోవడం అన్నదాతల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. అసలు రైతుబంధు పడుతుందా లేదా అని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఫోన్లకు మెసేజ్లు రాకపోగా బ్యాంకు ఖాతాలోనైనా జమైన ఏమోనని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. బ్యాంకు అధికారులు అకౌంట్ చెక్ చేసి మీ ఖాతాల్లో రైతుబంధు డబ్బులు పడలేదని చెప్పడంతో నిరాశతో వెటనుతిరుగుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని రైతులకు పెట్టుబడి సాయం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. రోజుకు ఎకరం చొప్పున రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసింది. కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధును రైతు భరోసాగా మార్చి ఎకరానా సంవత్సరానికి రైతుకు రూ.15 వేలు అందిస్తామని హామీ ఇచ్చింది. సీజన్ కు రూ.7500లు చొప్పున జమ చేయాల్సి ఉంది. కానీ కొత్త విధి విధానాలు ఖరారు కాకపోవడంతో పాత రైతుబంధు ప్రకారం సీజన్ కు ఎకరానా రూ.5000లు చొప్పున అందిస్తామని ప్రకటించింది. కానీ ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో ఎకరం వరకు కూడా పైకం పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి సభలో మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం ఇప్పుడైతే రూ.10,000 డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రూ.15,000 అందిస్తామన్నారు. రైతులు పొంగిపోయి కాంగ్రెస్కు ఓట్లు వేసి గెలిపించారు. చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలి రైతులకు ఎదురు చూపులు మిగిలాయి. పాలిచ్చే బర్రెను అమ్మి దున్నపోతును కొన్నట్టు ఉందని రైతులు వెటకారంగా విమర్శిస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మున్ముందు ఎలా ఉంటుందని నమ్మడం కష్టంగా ఉందని రైతులు చర్చించుకుంటున్నారు. జనంలో అసంతృప్తి కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. పెట్టుబడి సాయం అందించకపోవడానికి అసలు కారణం ఏమిటని పరిశీలిస్తే రాష్ట్ర ఖజానాలో విధుల కొరత ఉందని సందేహం వ్యక్తం అవుతుంది. ప్రభుత్వం స్పందించి రైతులకు పెట్టుబడి సాయం అందించాలని కోరుతున్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
21-12-2023



## అధికారులు బాధ్యతతో పనిచేయాలి

**ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని టీపీసీసీ కోశాధికారి, మాజీమంత్రి, బోధన్ నియోజక వర్గ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేటలో గల నీటి పారుదల శాఖ అతిధి గృహంలో బోధన్ డివిజన్ స్థాయి పోలీసులతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఎంతటి వారైనా వెనుకాడకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ లకు సూచించారు. పేకాట ఆడుతూ, గంజాయి, మత్తు పదార్థాలు తరలిస్తూ పట్టుబడిన వారిపై పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయాలన్నారు. పట్టణంలోని రాకాసిపేట్ లో, పాత బోధన్ లో మట్కా నిర్వహణ జోరుగా కొనసాగుతుందని ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి స్థాయిలో నియంత్రించాలని పోలీసులను సూచించారు. ఈ సమావేశంలో ఏసీపీ లు మల్లికార్జున కిరణ్ కుమార్, విజయసారధి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, పట్టణ,మండల అధ్యక్షులు పాషా, నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలో క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఫాస్టర్ అంతయ్య చౌదరి అధ్యక్షతన అధికారికంగా క్రిస్మస్ వేడుకలు జరిపారు. వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరైన బోధన్ ఆర్డీవో రాజాగౌడ్, ఏసీపీ కిరణ్ కుమార్ ల చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజగౌడ్, ఏసీపీ కిరణ్ కుమార్ లు క్రైస్తవ సోదర సోదరీమణులను తెలంగాణ ప్రభుత్వం తరపున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తరపున నిర్వహించిన క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విశ్వ మానవ సౌభ్రాతృత్వం అనే గొప్ప సందేషాన్ని ఇచ్చింది, శాంతి సామారస్యాలను కోరుకునేది క్రైస్తవ మతం అని వారు కొనియాడారు. ప్రపంచంలో 169 దేశాలలో ఏసు క్రీస్తు జన్మదిన వేడుకలు జరుపుకోవడం హర్షించదగ్గదన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా భారత దేశంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. క్రైస్తవులకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమను సంప్రదించాలని ప్రభుత్వ పరంగా తగిన పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకలను అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు గంగాధర్, శశిభూషణ్, ఎంపీడీవో పర్బన్న, థామసయ్య, విన్సెంట్, వినయ్ ప్రసాద్, అనిల్ కుమార్, దేవిదాస్, జ్యోతి రాజ్, తిమోతి రాజు, దీన్ దయాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**రూరల్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా**

**మండలాల నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కార్యకర్తలకు, నాయకులకు, రూరల్ ప్రజలకు అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని రూరల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాలక్ష్మి కాలనీలో గల ఆయన నివాస గృహంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయంలో గెలుపు ఓటమిలో సహజమని తాను ఎప్పటికీ ఓటమికి భయపడే నాయకున్ని కాదని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు రాజకీయంగా దశాబ్దాలుగా నని తన రాజకీయ చరిత్రలో ఇప్పటి వరకు ఎవరికీ తలవంచే వ్యక్తిని కాదని ఆయన అన్నారు. ఇప్పటివరకు తన వెంట నడిచిన నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసా కల్పించారు కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి గెలుపొందిందని వారు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు చూపించి ప్రజలను మోసం చేశారని తెలిపారు గ్యారెంటీలు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకి సాధ్యమయ్యే పని కాదని ఆయన తెలిపారు. తన హయాంలో ఇప్పటివరకు 1100 మందికి దళిత బంధు పథకం ఇప్పించానని, 3వేల గృహలక్ష్మి ఇల్లు మంజూరు చేశానని తెలిపారు. అయితే రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు సమస్త కృషి చేయాలని సూచించారు. ఇందులో భాగంగా ఓటమిపై మండల స్థాయి నాయకులు కార్యకర్తల స్పందన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, కొండాపూర్ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ మండల స్థాయి కేడర్ మార్చాలని, ఎవరు చెప్పినా మండల స్థాయి కేడర్ ప్రజల సమస్యలు వినిపించుకోలేదని చెప్పారు. ప్రజలందరికీ అందుబాటులో లేకపోవడం వల్లనే ఓటమికి కారణమైందని వారు వివరించారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో తెలియకుండా వారి పనులు కోసం మీ చుట్టూ తిరుగుతూ కాలయాపన చేశారని ఆయన దృష్టికి తెచ్చారు. కొందరు నాయకులు పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు అనూష, సారిక, జడ్పిటిసి సుమలత, డైరెక్టర్ శ్రీనివాసరావు, సిద్దుల నారాయణరెడ్డి, జక్రాన్ పల్లి ఎంపీపీ కుంచాల రాజు, డిచ్పల్లి నాయకులు లక్ష్మీనారాయణ, రాము, సొసైటీ చైర్మన్లు, పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ నిర్వాహకులకు ఘన సన్మానం




టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దివ్యాంగులకు సేవలందిస్తూ ఒక సంస్థను స్థాపించి నిరంతరం వారి సంక్షేమం కోసం పనిచేస్తున్న స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ నిర్వాహకులైన సొసైటీ కార్యదర్శి సూరి సిద్దయ్య, ప్రిన్సిపల్ ఎస్. జ్యోతిలను ముఖ్యఅతిథులు ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో అధికారికంగా నిర్వహించిన ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠలరావు, విశిష్ట అతిథిగా హాజరైన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల చిన్నచూపు చూడవద్దని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన పథకాలను వారికి అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంతోమంది నివ్యాంగులు వారికి ధృవీకరణ పత్రం కోసం హైదరాబాద్ వెళ్లవలసి వస్తుందని, దీంతో దూర ప్రయాణం చేసేందుకు వారికి ఆర్థిక భారం అవుతుందన్నారు. ఇలాంటి దివ్యాంగులకు తాను అండగా ఉంటానని వారి ట్రస్ట్ ద్వారా దివ్యాంగులకు సహకారం అందిస్తూ ఆర్థిక సహాయాన్ని అందజేస్తామన్నారు. దివ్యాంగులు తమకు వైకల్యం ఉన్నప్పటికీ అన్ని రంగాల్లో చాటుతున్న వారి ప్రతిభ నైపుణ్యతలను ప్రశంసించారు. అంతేకాకుండా దివ్యాంగుల పట్ల నిరంతరం అంకితభావంతో సేవలు అందిస్తూ వారి సంక్షేమంతో పాటు వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ఉత్తమ సేవలు అందిస్తున్న నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ నీతు కిరణ్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సుదం లక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, వికలాంగుల హక్కుల కమిటీ సభ్యులు, జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల్లో చదువుతున్న మానసిక వికలాంగులు, శారీరక వికలాంగులు అందరూ పాల్గొన్నారు.

## వెల్నెస్ సెంటర్ కు వసతి కల్పించండి


**రిటైర్డ్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వెల్నెస్ సెంటర్ కు సౌకర్యవంతమైన వసతిని కల్పించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎంప్లాయిస్, పెన్షనర్స్, జర్నలిస్టుల వెల్నెస్ సెంటర్ నిర్వహణకు ప్రస్తుతం ఉన్న వసతి సరిపోవటం లేదని, డెంటల్, ఫిజియోథెరపీ, ఈసీజీ కు సంబంధించి న విలువైన సామాగ్రి వినియోగించుకునేందుకు వసతి లేక మూలన పడి ఉన్నాయని, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కలెక్టర్ కు వసతి లో కోరారు. నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి వెల్నెస్ సెంటర్ కు అదనపు వసతి కల్పింస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్రావు తెలిపారు. పెన్షనర్స్ డే సందర్భంగా కలెక్టర్ సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో సంఘం జిల్లా నాయకులు ఈవీఎల్ నారాయణ, ప్రసాదరావు, శిర్ప హనుమాన్లు, అందే సాయిలు, ఆజాద్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ కు ఇందల్వాయి స్కూల్ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి అండర్ 17 అంతర్ పాఠశాలల కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ నైపుణ్యతలు కనబరిచిన విష్ణు, సురేష్ జిల్లా జట్టులో చోటుకు సాధించారు. అంతేకాకుండా అద్భుతమైన ప్రతిభ ప్రదర్శించిన విష్ణును జిల్లా జట్టుకు కెప్టెన్ గా నియమించారు. దీంతో వీరు ఈనెల 21 నుంచి 23 వరకు హనుమకొండ జిల్లాలో నిర్వహించనున్న 67వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ పాఠశాలల అండర్ 17 కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది నాగరాణి, లక్ష్మీనాదం, శైలజ, గోపి, స్వప్న, సుజాత తదితరులు వీరిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# డిగ్రీ, పీజీ కళాశాలల్లో సెల్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలి

**తెలంగాణ యూనివర్సిటీ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేశ్వర్ డిమాండ్**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లాలోని గిరిరాజ్ ప్రభుత్వ ఆటనామస్ డిగ్రీ కళాశాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో నడుపుతున్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ లను రెగ్యులర్ గా మార్చాలని తెలంగాణ పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ బుర్ర వెంకటేశం ను హైదరాబాద్ సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆటనమాస్ డిగ్రీ, పీజీ కళాశాలలో సెల్ ఫైనాన్స్ కోర్సులను నడుపుతున్నారని,కోర్స్ ఫీజులకు సంబంధించిన డిగ్రీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడం లేదని, ఎమ్మెస్సీ విద్యార్థులకు కోర్స్ ఫీజు రూ.36,500 ఉండగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.20వేలు మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తున్నారన్నారు. మిగతా సంవత్సరానికి 16 వేల ఫీజు విద్యార్థులపైనే అదనపు ఆర్థిక భారం పడుతుందని, ప్రభుత్వ కాలేజీలలో దాదాపు 90 శాతం మంది పేద విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ పథకం మీదనే ఆధారపడి చదువుకుంటున్నారని తెలిపారు. వారు చదువుకునే కాలేజీలలో ల్యాబ్, లెక్చరర్ల కొరత ఉంది కావున లెక్చరర్స్ నియమించాలని కోరుతున్నాం. నూతన ప్రభుత్వం వెంటనే డిగ్రీ, పీజీ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న పీజీ సీట్లను మరొక కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. సకాలంలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫిజురియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ తెలంగాణ అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు శ్యాం, సహాయ కార్యదర్శి మస్తాన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అన్ని విధాల సిద్ధంగా ఉండాలి



**- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

రాబోయే పార్లమెంటు ఎన్నికల కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉండవలసినదిగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే పార్లమెంటు ఎన్నికలను కూడా ప్రశాంత వాతావరణంలో, సాఫీగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా నిర్వహణ పరమైన ఏర్పాట్లపై దృష్టిని కేంద్రీకరించాలని, ఈ నెలాఖరు నాటికి నిర్దేశించిన 9 అంశాలతో కూడిన వివరాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా పక్కాగా ఉండాలని, మార్పులు, చేర్పుల కోసం వచ్చే దరఖాస్తులను పరిశీలిస్తూ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఓటరు జాబితాలో ఇంకనూ ఎక్కడైనా చిరునామాలు, అస్పష్టమైన ఫోటోలు ఉన్నట్లయితే అలాంటి వాటిని సవరించాలని సూచించగా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సీఈఓ దృష్టికి తెచ్చారు. నియోజక వర్గాల వారీగా ప్రతిరోజు రిటర్నిగ్ అధికారులతో సమీక్షిస్తున్నానని, త్వరలో అన్ని దరఖాస్తులను పరిష్కరిస్తామని తెలిపారు. జనవరి 6, 2024 న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపొందించేలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతేగాక ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తిస్తున్నామన్నారు.పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పుల విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై సమీక్షించి




వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూ తుది ఓటరు జాబితాను రూపొందిస్తామన్నారు .కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంలను ఖరారు చేయాలని, నిబంధనలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని,భద్రతాపరమైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని వికాస్ రాజ్ సూచించాగా అందుకు తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ నివేదికలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మను చౌదరి, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరిండెంట్ అనిల్ కుమార్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (21-12-23)ff_times of varha main (13-2).qxd 12/21/2023 7:14 AM Page 3



# మహాలక్ష్మి పథకానికి మహిళల అపూర్వ స్పందన





జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

మహాలక్ష్మి పథకానికి అపూర్వ స్పందన లభిస్తున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గతంలో ప్రతిరోజు ఒక లక్షా 20 వేల మంది వరకు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తుండగా, ఈ నెల 9 నుండి ప్రారంభమైన మహాలక్ష్మి పథకం వల్ల ఆ సంఖ్య సుమారు రెండు లక్షల వరకు పెరిగిందని, ప్రస్తుతం ఆర్టీసీ బస్సులో మహిళా ప్రయాణికుల ఆక్యుపెన్సీ 63 శాతం ఉందని అన్నారు. బుధవారం కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి మహిళలతో రద్దీగా కిట కిటలాడుతున్న ప్రయాణ ప్రాంగణాన్ని, ప్లాట్ ఫారాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మహిళలు, ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థినిలకు మండల, జిల్లా కేంద్రాలకు బస్ లలో ఉచిత ప్రయాణం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వరుస సెలవులు వస్తున్న నేపథ్యంలో ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్సు సర్వీసులు నడపాలని సూచించారు. కాగా రద్దీ ఎంతో సునిశితమైన అంశమని బస్సు డ్రైవర్లు, కండక్టర్లు ఒత్తిడులను సమన్వయంతో అధిగమించాలన్నారు. మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రయాణం కొనసాగించేలా వారికి సహకరించాలని కలెక్టర్ సూచించారు. అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళల భద్రతకు తగు ఏర్పాట్లు చేయాలని, రద్దీకి అనుకుగుణంగా అవసరమైతే పోలీస్ రక్షణ కల్పిస్తామని, ప్లాట్ ఫారాలు శుభ్రంగా ఉంచాలన్నారు. వారికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిరకు సూచించగా మంచినీటి సౌకర్యం, పెయిడ్ టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయని, అదనంగా ఉచిత టాయిలెట్ బ్లాక్స్ , డ్రైనేజి ఏర్పాటు చేయవలసి ఉందని తెలుపగా మునిసిపల్ అధికారుల ద్వారా పనులు చేయిస్తానని తెలిపారు. జీరో టికెట్ ఇస్తున్న విధానాన్ని కండక్టర్ ని అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ అధికారులు అందిస్తున్న సేవలు, ఉచిత ప్రయాణంపై మహిళా ప్రయాణికులను అభిప్రాయం అడుగగా పల్లె వెలుగు బస్సులతో పాటు ఎక్స్ ప్రెస్ బస్సుల సంఖ్య పెంచితె బాగుంటుందని తెలిపారు. ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన తరువాత ఆర్టీసీ బస్టాండ్లు కిట కిటలాడుతున్నాయని, మధ్యాన్నం 12 నుండి రాత్రి 7 గంటల వరకు రద్దీ ఎక్కువగా ఉంటున్నదని అన్నారు. ఈ నెల 9 నుండి 19 వరకు కామారెడ్డి డిపో నుండి 6,82,887 మంది ప్రయాణికులు ప్రయాణించగా అందులో మహిళలే 4,29,812 మంది ఉన్నారని, సరాసరి 63 శాతం ఆకుపెన్సీ వారితో నిండిపోతున్నదని, 37 శాతం పురుషులుంటున్నారని అన్నారు. మొదటి రోజు 30 శాతం, రెండవ రోజు 57 శాతం వినియోగించుకోగా, ఆ తరువాత ప్రతిరోజు 65 నుండి 68 శాతం మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భాద్యత చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## మెడికల్ రిప్రజెంటేటివ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మె



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎఫ్ఎంరాయి ఇచ్చిన పిలుపు మేరకు నిజామాబాద్ మెడికల్ రెప్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఒక రోజు దేశవ్యాప్త సమ్మె చేశారు. ఈ సమ్మేళనం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫార్మా కంపెనీల మేనేజ్‌మెంట్ నిఘా పెరిటా అరాచకాలు చేస్తున్నవని విమర్శించారు. లక్ష్యాలు పెరిట మానసిక వొత్తిడికి గురి చేస్తున్నరని ఆరోపించారు. ఈ కార్యక్రమానికీ సంగీబావం తెలుపుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ మెడికల్ రెప్స్ న్యాయమైనా డిమాండ్లు తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కరీముల్లా, సంపత్, శ్రీపాద్ లక్ష్మీకాంత్, మణిదీప్, శ్రీనివాస్, జగదీష్, గిరీష్ తో పాటు 60 మంది మెడికల్ రెప్స్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నీకి ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు ఇందల్వాయి లోని ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ లో ప్రతిభ నైపుణ్యత కనబరిచిన విద్యార్థులు పల్లవి,సిరివెన్నెల,సుజాత, గంగోత్రి వీరు జిల్లా జట్టులో స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. దీంతో ఈనెల 21 నుంచి 23 వరకు హనుమకొండలో జరగనున్న 67వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ పాఠశాలల అండర్ 17 బాలికల కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను,వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు శృతిని ప్రత్యేకంగా అభినందించారు. చేస్తారని ఆశిస్తున్నమన్నారు. ఈ కార్య క్రమంలో కళా కారులు కర్క రమేష్,బి.నవీన్, చిట్టిబాబు,గోదావరి,మహేందర్, ఆంజనేయులు, స్రవంతి, నరేష్, సాయి బాబు, విజయ్, డప్పు సంతోష్,కలిగోట మహేష్, గంగాధర్, దత్తూ రాం,సింధుజ, రాజేష్, సంజీవ్, మహేష్ రెడ్డి, సద్గురు,లింగపురం సాగర్,మోర్తాడ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ బోర్డ్ అడ్వైజరీ కమిటీలో ముగ్గురు బిజెపి నాయకులు

జస్వంత్, శ్రీనివాస్, ఆదేశ్ లకు సముచిత స్థానం



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

సమాచార, బోర్డ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా హైదరాబాద్ ప్రాంతంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేట్‌లో అడ్వైజరీ ప్యానెల్ మెంబర్‌గా నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులకు సభ్యత్వాలు దక్కాయి. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ ఆధ్వర్యంలో వారికి పదవులు కల్పిస్తూ నియామక పత్రం అందజేశారు. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయ జాయింట్ సెక్రటరీగా వ్యవహరిస్తున్న కందుల జస్వంత్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా వ్యవహరిస్తున్న శిలా శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఆదేశ్ కోర్వ లను నియమించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బసవాపురం లక్ష్మీనరసయ్య, పార్టీ నాయకులు తదితరులు ఈ నియామకాల పట్ల వారిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయస్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్‌కు అమూల్య, సంజన



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయస్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీలకు మగ్గిడి గ్రామానికి చెందిన సుంకరి అమూల్య, తవ్ డిశెట్టి సంజన ఎంపికయ్యారు. ప్రస్తుతం అమూల్య డిచ్పల్లి మండలంలోని సుద్ధపల్లిలో గల సోషల్ వెల్ఫేర్ విద్యాసంస్థలో ఇంట ర్మీడియట్ ఫస్టియర్ చదువుతోంది. అదే విధంగా సంజన దాస్ నగర్ లోని జ్యోతిబాపూలే జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతోంది. అయితే ఇటీవల మహబూబ్నగర్ జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలిపి ఛాంపి యన్షిప్ సాధించేందుకు కీలకపాత్ర పోషించారు. దీంతో తెలంగాణ రాష్ట్ర జట్టులో చోటు సాధించి ఈనెల 24 నుంచి 30 వరకు తమిళనాడు రాష్ట్రంలోని తిరువళ్ల వార్ లో జరిగే అండర్ 17 బాలికల వాలీబాల్ ఛాంపి యన్షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా క్రీడల నిర్వహణ కార్యదర్శి కే. సంగీతరావు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మల్లేష్ గౌడ్, మగ్గిడి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు హరిత, సర్పంచ్ నరసయ్య, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయుడు మధు, సుద్ధపల్లి రెసిడెన్షియల్ పి ఈ టి లతా, దాస్ నగర్ ప్రిన్సిపల్ సంజీవరెడ్డి, పి ఈ టి రజిత తదితరులు వీరిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## మహారాష్ట్ర సరిహద్దు ప్రాంత స్కూళల్లో ఉన్న కొందరు ఉపాధ్యాయులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

సమయపాలన పాటించని కొందరు ఉపాధ్యాయులు...

చూసి చూడనట్లుగా వ్యవహారిస్తున్న మండల విద్యాధికారి..

( ఏఐఎస్.బి ) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజక వర్గం మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న మద్నూర్, జుక్కల్ మండలల ఆయా ఆయా గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని( ఏఐఎస్బి) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్నూర్,జుక్కల్ మండలలు మహారాష్ట్రకూ 5 కిలో. మీటర్ల దూరంలో ఉంటుందని కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు అయితే కనీసం ఉదయం ప్రార్ధనకూ కూడ హాజరు కావడం లేదని ఆయన పేర్కొ న్నారు. ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలు తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నప్పటికి అక్కడ అక్కడ మాత్రం మరాఠి చదువులు కొనసాగుతునయని,అయితే మారు మూల సరిహద్దు ప్రాంతలలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయులు మాత్రం స్థానికంగా పాఠశాలలో ఉండకుండా మహా రాష్ట్రంలోనే ఉంటున్నారని ఆయన అన్నారు. ఉదయమే పాఠశాలలకు రావాల్సి ఉండగా సమయ పాలన ఏ మాత్రం పాటించడం లేదని మరియు ఉపాధ్యాయులు వచ్చేంత వరకు పిల్లలు ఆరు బయటే కూర్చొని ఉపా ధ్యాయుల కోసం ఎదురు చూడాల్సి ఉంటుందని ఆయన పేర్కొ న్నారు. ఇదంతా మండల విద్యాధి కారి పర్యవేక్షణ లేక పోవడం వల్లనే ఇలా జరుగు తుందని ఆయన అన్నారు. కావున వెంటనే జిల్లా ఉన్నత అధి కారులు, జిల్లా విద్యాశాఖ అధి కారులు స్పందించ కుంటే పేద, మధ్య తరగతి వర్గాల విద్యార్థులు చదువుకు దూరవుతారని ఆయన అన్నారు..

## మండల సమాక్య సమావేశం

హాజరైన డిఆర్‌డిఓ,డిపిఎం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రంలో మండల సమాక్య ఇసి సమావేషం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అదనపు డిఆర్‌డిఓ మదుసుదన్, డిపిఎం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సమావేశంలో సిబ్బందికి,ప్రాజెక్ట్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. బ్యాంక్ లింకేజి టార్గెట్లో, ఇప్పుడివరకు 75% సాధించినందున, మిగిలిన 25% పూర్తి చేయుటకు ప్రణాళిక ఏర్పచుకొని పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఇ సి సభ్యులకు పి ఎం ఎఫ్ ఎం ఇ పథకంద్వారా 35 % సప్సిడీ పొందే అవకాశం ఉన్నందున పిండి, కారం, మసాలా, పసుపు, గిర్నీలు, బేకరీ ల సంబందించిన మిషనరీ ఎదుగిదల కొనుగోలు చేసి ఆదాయం పొందే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలలో ఎంటర్ప్రైజెస్ లలో రెగ్యులర్ ఎక్టీవిటిలే కాకుండా డిమాండ్ లు యున్న ఏ క్టీవిటీలు చేసుకోవాలన్నారు. శ్రీనిధి ద్వారా సోలార్ యునిట్ పతకం ఊయోగించుకున్నవారికి 20% సబ్సిడీ యున్నదని అన్నారు. వ్యాపారపరంగా ముందడుగు మహిళలు.ల్ వేయాలని వినూత్నంగా నాటుకోళ్ల పెంపకం,సీమపందుల పెంపకం, అలాగే గాడిదపాలపోషణ వంటి కార్యక్రమాల ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు.. ఈ కార్యాక్రమములో వీరితోపాటు ఏపీఎం అనిల్ కుమార్,సీసీ లు, ఎమ్మేస్ ఓ బి లు వివిదగ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు

## కళాకారులకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

కళాకారుల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరామ్ కు వినతి పత్రం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేసిన నిజామాబాద్ జిల్లా కళాకారులను గుర్తించు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కళాకారుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాంకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన ఓ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కోదండరామ్, తెలంగాణ ఉద్యమ ప్రముఖ కళాకారులు నేర్నాల కిషోర్ హాజరయ్యా. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో ధూమ్ దాం లలో కష్టపడి పని చేసిన నిజామాబాద్ జిల్లాలో అర్హులైన కళాకారులకు న్యాయం చేసి ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షుడు అష్ట గంగాధర్, ప్రధాన కార్యదర్శి కర్క రమేష్ అధ్వర్యంలో వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కుటుంబాలకు దూరమై, ఎన్నో త్యాగాలు చేసి గ్రామ గ్రామాల్లో అవగాహన కల్పించిన అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కొంతమందికి కళ సారధి ద్వారా ఉద్యోగాలు కల్పించి అర్హులైన మరికొందరిని విస్మరించడం ద్వారా వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వ్యక్తిగతంగా సొంత పనులు, ఉద్యోగాలు వదిలి పాటలు పాడిన కళాకారులు ఇప్పుడు కూటికి లేక కూలి నాలి చేసుకుంటున్నారన్నారు. ఉద్యమంలో జేఏసీ చైర్మన్ గా మీరు చేసిన ఉద్యమంలో మా కళాకారుల, ఆట పాటతో ఉద్యమానికి ఊతం ఇచ్చిన కళాకారుల స్వరాన్ని ప్రస్తావించారు. కళాకారుల పరిస్థితిని అర్థం చేసుకొని అర్హులైన కళాకారులకు న్యాయం

## వివాహ విందు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త ౧- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి మంగళవారం రాత్రి బొమ్మందేవ్‌పల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుని కుమారుని రిసెప్షన్లో పాల్గొని అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన విభాగ ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్,ఉమ్మడి రాష్ట్ర మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎల మంచిలి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, నసు ల్లాబాద్ మండలం అధ్యక్షులు నందు పటేల్,తోపాటు కాంగ్రెస్ నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
21-12-2023



# కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే కబర్ధర్

## బాన్సువాడ నియోజక వర్గ ఇంఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త ఋ బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కుర్ మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ సుధాకర్ యాదవ్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజక వర్గ ఇంఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఇంటిపై జరిగిన దాడికి సంబంధించిన వివరాలను అడుగగా 29/11/2023న బుధవారం రాత్రి 10:30 గంటల సమయంలో బీర్కుర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టి కార్యాకర్తలు వడ్ల బస్వరాజ్ తండ్రి మొనప్ప, కోట (గొల్ల) చిన్న సాయిలు తండ్రి గణపతి, మాజీ వార్డ్ సభ్యుడు కొమిరె రఘు, గుండురు శేఖర్ గౌడ్ తండ్రి రామగౌడ్, గోపన్ పల్లి నవీన్ తండ్రి సురేష్, బొందిలి భవాని సింగ్, పిడుగు బసంత్ సల్లు అనే వ్యక్తులు పుల్లుగా మద్యం సేవించి ఇనుప రాడ్లు పట్టుకొని వచ్చి మమ్మల్ని చంపేస్తాం అంటూ బెదిరిస్తూ మా ఇంటిపై దాడి చేసి తలుపులు పగల గొట్టడానికి చాల సేపు ప్రయత్నాలు చేశారు, నాన రకాలైన బూతు మాటలు తిడుతూ, లం.......కొడకా తలుపు తియ్యురా కాంగ్రెస్ పార్టీ కి సపోర్ట్ చేస్తావా అంటూ తలుపు బద్దలు కొట్టిన తలుపులు ఊడి రాకపోవడంతో మాఇంటి బయట ఉన్న నా బైక్ ఏపీ 25 ఏకే 2974 ను తగుల బెట్టడానికి ప్రయత్నం చేయగా



అటువైపు నుండే వెళ్తున్న వడ్ల రమేష్ అనే వ్యక్తి అడ్డుకునగ వారి చేతిలో ఉన్న ఇనుప రాడ్లతో నా బైక్ ను ధ్వంసం చేయడం జరిగిందని, తెల్లవారిన తర్వాత పోలిస్ స్టేషన్ కు వెళ్లి పిర్యాదు చేయగా పోలీసులు కాంప్రమైజ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఆరోజు తలుపులు ఊడి ఉంటే మా ప్రాణానికి ప్రమాదం జరిగేదని మాజీ ఎంపీటీసీ సుధాకర్ యాదవ్ వివరించారు. స్పందించిన ఏనుగు రవీందర్ రెడ్డి వెంటనే పోలీస్ స్టేషన్ కు పోన్ చేయగా ఎస్సై లీవ్ లో ఉన్నారని ఇంఛార్జి ఎస్ఐ సీత రామమ్మ తెలపడంతో, ఏనుగు రవీందర్ రెడ్డి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఇంటిపై జరిగిన దాడి పై ఇప్పటి వరకు ఎందుకు ఎఫ్ ఐ ఆర్ చేయలేదని అడుగగా తన పై అధికారులతో సమీక్షించి కేస్ చేస్తామని ఇంఛార్జి సీత రామామ్మ తెలుపగా వెంటనే ఏనుగు రవీందర్ రెడ్డి ఎస్ ఐ తో పోన్ లో సంబాషించగ ఇంఛార్జి ఎస్ ఐ సీత రామమ్మా ఎఫ్ ఐ ఆర్ బుక్ చేయడం జరిగింది. అనంతరం ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంకోసారి కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వచ్చిన, వారిపై దాడులు జరిగిన కబార్ధర్, ఎవ్వరిని విడిచి పెట్టేది లేదని తను కూడా నాలుగు సార్లు ఎంఎల్ఎ చేశానని, ఇటు వంటి వాటికి సహించేది లేదని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎలమంచలి శ్రీనివాస్ రావు, మాసాని శ్రీనివాస్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, ఇండ్ల విజయ్ ప్రకాష్, నందు రెడ్డి, కొండారెడ్డి, కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు శంకర్, టౌన్ అధ్యక్షులు యమ రాములు, కుని పుర్ రాజారెడ్డి, దామరంచ సొసైటీ డైరెక్టర్ గంగాధర్ ,దులిగ రాజు, ఎక్బాల్ , ఓంకార్, యిరాస్ సాయిలు యాదవ్ వీరితో పాటు బాన్సువాడ, నసురుల్లబాద్, వర్ని, చందూర్, పొతంగల్, కోటగిరి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాదాపు 300మంది వరకు ఉన్నారు

## కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం కరపత్రాల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష పీఠం,పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ అవుట్ డోర్ స్టేడియంలో జనవరి 21న నిర్వహించే కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞం కు సంబంధించిన కరపత్రాలను మంగళవారం హనుమాన్ భక్తులకుపంపిణీ చేయడం జరిగింది. నసు రుల్లాబాద్,బీర్కూర్,మద్నూర్, బిచ్కుంద,పెద్ద కోడప్పగల్, జుక్కల్,గాంధారి, ఎల్లారెడ్డి, నిజం సాగర్,పిట్లం మండలాలకు చెందిన హనుమాన్ దీక్ష మాలధారణ ముఖ్య ప్రతినిధులకు, పీఠం గురు స్వాములకు కలిసి కరపత్రాలను అందజేశారు.తిరు పతికి ఎంతమంది భక్తులు వస్తున్నారు,ఇలా వస్తున్నారు, వాలంటీర్ సేవలకు ఎంత మంది,కార్యక్రమంలో పాల్గొనే వారి సంఖ్య ఎంత,ఇతరత్రా విషయాలు చర్చించుకొని సంపూర్ణ స్థాయిలో సమాచారాన్ని తమకు చేర వేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో శ్రీ హనుమాన్ దీక్ష సేవాసమితి రాష్ట్ర సీనియర్ ప్రచార కార్య దర్శి నసురుల్లాబాద్ సాయి గౌడ్ గురు స్వామి, రాష్ట్ర ప్రచార కార్య దర్శులు అంబిలిపూర్ రాజుగురు స్వామి, పాలకుర్తి దత్తు గురు స్వామి, కౌర్వార్ బసవరాజ్ గురుస్వామి, తోపాటు హను మాన్ దీక్ష పరులు గూడెం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారులి.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జిని మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మానిక్ రావు ఠాక్రే ను హైదరాబాద్ లోని ఎం ఎల్ ఏ క్వార్టర్స్ లో బుధ వారం మర్యాద పూర్వ కంగా టిపిసిసి మైనారిటీ ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్ కలి సారు.అనంత రం రాష్ట్ర పంచా యతీ రాజ్ మంత్రి ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూయ సీతక్క ను మర్యాద పూర్వ కంగా కలిశారు.ఈ కార్య క్రమంలో షఫీ, సోయాయిల్, జొన్నల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల పోరాట ఫలితమే బిఆర్ఎస్ పతనం



### నూతన సిఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, నిరుద్యోగులు చేసిన పోరాటాల ఫలితంగానే బిఆర్ఎస్ ప్రభుత్వం పతనమైందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రం వస్తే లక్షలాది ఉద్యోగాలు వస్తాయని భావించిన, ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగుల కన్నీళ్లకు కారణమైన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపరన్నారు. నూతన ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డికి శుభా కాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో విద్యారంగ సమస్యలు పరిష్కారం అవు తుందన్న నమ్మకం ఉందని,రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 3500 కోట్ల ఫీజు బకా యిలను,యూని వర్సి టీలలో అధ్యాపకుల నియా మకాన్ని, రాష్ట్ర వ్యా ప్తంగా అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి తొందరగా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితిని 61 సంవ త్సరాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెంచడం జరిగిందని, దీనివల్ల నిరుద్యోగులకు తీరని అన్యాయం జరి గిందన్నారు.వయో పరి మితి విషయాన్నీ కూడా సమీ క్షంచాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్య క్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్, రాజు, నవీన్, సప్న, సరిత, స్వప్న సరస్వతి, నవనీత్, అశ్వక్లు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ మేనేజర్ పై సరియైన చర్యలు తీసుకోవాలి

### - పత్రికా ముఖంగా తెలిపిన బాధితులు



టైమ్స్ ఆఫ్ వార్త బిబిపేట కామారెడ్డి

జిల్లాలోని బీబీపేట్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆనంద రోషన్, బీబీపేట్ మండలానికి చెందిన ఆమ్లెట్ గ్రామమయిన రామారెడ్డి పల్లికి చెందిన షరీఫ్ అనే వ్యక్తిని యూనియన్ బ్యాంకు మేనేజర్ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంక్ మేనేజర్ యొక్క ఆగడాలు మితి మీరుతున్నాయని, ఖాతాదారులకు ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనిపై పై అధికారులు వెంటనే స్పందించి ఖాతాదారుల యొక్క సమస్యలను పరిష్కరించాలని, సదరు బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి 108 కళాశాలతో ప్రత్యేక అభిషేకం, పడి, మెట్ల పూజ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని వైశ్య సంఘం ఆవరణలో మంగళవారం రాత్రి చిదుర సచిన్ స్వామి కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి 108 కళాశాలతో ప్రత్యేకంగా అభిషేకం చేయడంతో పాటు పంచామృ తాభిషేకం, పడి, మెట్ల పూజ మహోత్సవాన్ని గురు స్వాముల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. పూజలో పాల్గొన్న స్వాములందరికీ ఆచమాన్యం ఉత్తరాన ప్లేట్లు, ఉచితంగా పంపిణీ చేశారు. 18వ సారి శబరి మలకు వెళ్తున్న స్వాములకు, గురు స్వాములకు నూతన వస్త్రధారణ సేవ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ గురుస్వా ములు బైజుగం శంకర్ గుప్తా, పిన్నూరి మల్లికార్జున రావు, ర్యాల విట్టల్ రెడ్డి, ముదిరెడ్డి విట్టాల్ రెడ్డి, శంకర్ గౌడ్, ధనగారి కృష్ణారెడ్డి తోపాటు మాల ధరించిన అయ్యప్ప స్వాములు, వైశ్య సోదర, సోదరీమణులు, మాత స్వాములు, భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు,

## ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి






ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల తహసిల్దార్లతో మాట్లాడారు. ఓటర్ల జాబితా లో మార్పులు, చేర్పులపై సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలాల వారిగా మృతి చెందిన ఓటర్లు వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఒక వ్యక్తి పేరు రెండు చోట్ల డబుల్ ఓట్ల వివరాలు సేకరించి, వారికి నోటీసులు అందజేసి ఒకచోటే జాబితాలో పేరు ఉండే విధంగా చూడాలని తెలిపారు. జనవరి ఒకటి 2024 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. మృతి చెందిన వారి పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని చెప్పారు. ఓటు హక్కు కలిగి ఉండి ఇతర ప్రాంతాలకు వెళితే వారికి నోటీసులు ఇచ్చి తొలగించాలని సూచించారు. ధరణిలో పెండింగ్ ఫైల్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే వాటిని పరిష్కరించాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఏవో మసూర్ అహ్మద్, ఎన్నికల విభాగం అధికారులు ప్రేమ్ కుమార్, అనిల్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా

### ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీతో పాటు, ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లపై దృష్టి పెట్టాలన్నారు. ఫోటో ఎలక్టోరల్ రోల్ కు సంబంధించి, పెండింగ్ దరఖాస్తులు అన్ని పరిష్కరించాలని, ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడాలన్నారు. జిల్లా ఎన్నికల ప్రణాళిక తో పాటు, నియోజకవర్గ వారిగా, పార్లమెంట్ నియోజకవర్గ వారిగా ఎన్నికల ప్రణాళిక రూపొందించాలన్నారు. సెక్టార్ అధికారుల నియామకం చేపట్టి, వల్నరబుల్ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి, వీడియో సర్వేలెన్స్, వీడియో వివింగ్ టీముల, అసిస్టెంట్ వ్యయ పరిశీలకుల ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయ పార్టీలతో సమావేశమై రేట్ చార్ట్ సిద్ధం చేసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఎస్ఎస్ఆర్ ప్రక్రియ సమయంలోగా పూర్తి చేస్తామని, సంబంధిత అన్ని దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరిస్తామని అన్నారు. ఏఎస్డి జాబితా ప్రకారం ఫారం-7, 8 లను అప్లై చేయించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఆర్డీవో లు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ అసమర్ధ పాలనను ఎండగట్టిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్

అసెంబ్లీ సాక్షిగా టిఆర్ఎస్ అసమర్ధ పాలనను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎండగట్టారు.నీళ్లు నిధులు నియామకాల నినాదంతో మిగులు బడ్జెట్ తో ఏర్పడ్డ తెలంగాణ లో బంగారు తెలంగాణ అంటూ మాయ మాటలు చెబుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పేదవాళ్లకు ఇల్లు లేక కనీసం తినడానికి తిండి లేక ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలు ఎన్నో ఉ న్నాయన్నారు. వాళ్లను గుర్తించనటువంటి ఎల్లారెడ్డి నియోజకవర్గ అసమర్ధ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో కనీసం ఒకటో తారీకు ప్రభుత్వ ఉ ద్యోగులకు జీతాలు ఇవ్వలేక వాళ్ల కనీస అవసరాల కోసం తీసుకున్న ఫైనాన్సో సరైన సమయంలో కిస్తీలు కట్టలేక పెనాల్టీలు కడుతు సిబిల్ స్కోర్ పడిపోయి మళ్లీ రుణం పొందలేని సందర్భాలు చాలా ఉన్నాయి అని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యేల తీరు దోచుకున్నోనికి దోచుకున్నంత దాచుకున్నోడికి దాచుకున్నంత అనే విధంగా పరిపాలించి వాళ్ల కుటుంబాలను బంగారు మయముగా మార్చుకొని మిగులు బడ్జెట్ తో ఏర్పడ్డ తెలంగాణ ను లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చి ప్రతి వ్యక్తి మీద 1,60,000 రూపాయల అప్పు మిగిల్చారని హరీష్ రావు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారం రోజుల్లోనే హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో రెండు గ్యారెంటీలను అమలు చేశారన్నారు. మిగతా నాలుగు గ్యారెంటీలను కూడా త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ గత మాజీ ఎమ్మెల్యేలతో వెనుకబడిపోయింది అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి పేదవానిఅభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడిన తీరుకు ఎల్లారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలమంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు

TIMES OF VARTHA (21-12-23)ff_times of varha main (13-2).qxd 12/21/2023 7:14 AM Page 5



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
21-12-2023



# కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య శాఖ అధికారులతో కోవిడ్ ముందస్తు నియంత్రణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో కోవిడ్ వ్యాపి చెందకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మే మాసం నుండి కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదు కాలేదన్నారు. లక్షణాలున్న వారందరికీ కోవిడ్ పరీక్షలు చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో 2,724 కోవిడ్ బెడ్స్ అందుబాటులో ఉన్నాయని, అవసరమయితే మరిన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కోవిడ్ నియంత్రణ డ్రగ్స్, ఆక్సిజన్, వెంటిలేటర్లు, పిపిఇ కిట్లు, మాస్క్ లు అందుబాటులో ఉంచాలని, జిల్లా ప్రధాన ఆసుపత్రిలో కోవిడ్ వార్డు, కోవిడ్ ఓపి, ల్యాబ్ లు క్రియాశీలం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితులు ఉత్పన్నమయిన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎదుర్కోవడానికి సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా వైద్య,ఆరోగ్య అధికారిణి డా.బి.మాలతి, డిసిహెచ్ఎస్ డా.బి. వెంకటేశ్వర్లు,మెడికల్ సూప రింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, ఉప జిల్లా వైద్యాధి కారి డా. బి. సైదులు, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. వి. సదానందం, డా. డి. రమాదేవి, డా. సందీప్, కె. అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శాలిపేటలో ఉప సర్పంచ్ ను హత్య చేసిన స్వంత అన్న



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో గ్రామ ఉప సర్పంచ్ ఆంజనేయులును అతి దారుణంగా హత్య చేశారు. గ్రామ ఉప సర్పంచ్ అంజనేయులు ను తన స్వంత అన్న అయిన సత్యనారాయణ పాత కక్షల కారణంగా మంగళవారం అర్ధరాత్రి తరువాత అతి దారుణంగా హత్యచేశారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని, నిందితుడైన సత్యనారాయణను అరెస్ట్ చేసి అతనిపై చర్య తీసుకునే వరకు మృతదేహన్ని తరిలించ వద్దని పోలీసులను అడ్డుకున్నారు. దీనితో గ్రామస్థులకు పోలీసులకు మధ్య వాగ్వాదం ఏర్పడింది. పోలీసులు ఆందోళన కారులను చెదరగొట్టి మృతదేహన్ని ఫోస్ట్ మార్టమ్ కు చేగుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, హత్య చేసిన వారిపై కేసు నమోదు చేశారు.

# డిజిటల్ విద్యా బోధనతో స్మార్ట్ స్కూల్ దిశ

### శ్రీ కృష్ణప్రసాద్ మెమోరియల్ పోలీస్ వెల్ఫేర్ పాఠశాల

### పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



డిజిటల్ విద్యా బోధనతో స్మార్ట్ స్కూల్ దిశగా శ్రీ కృష్ణప్రసాద్ మెమోరియల్ పోలీస్ వెల్ఫేర్ పాఠశాల ముందుకు దూసుకెళ్తుందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు.శ్రీకృష్ణ ప్రసద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో యన్అర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాసులను స్కూల్ చైర్ పర్సన్ హృదయ మేనాన్ తో కలసి పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈసంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ మాట్లాడుతూ 1995లో ప్రారంభమైన ఈ పాఠశాల అంచెలంచెలుగా ఎదిగి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పాఠశాలను బలోపేతం చేసినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలీస్ వెల్ఫేర్ స్కూల్ ఎక్కడ కూడా లేదని అన్నారు. మారుతున్న కాలానుగుణంగా నూతన టెక్నాలజీని వాడుకుంటూ విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో ఈ డిజిటల్ తరగతులు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో ప్రోత్సహించడం ద్వారా ఉన్నత స్థానం అందించాలనే సంకల్పంతో యన్అర్ ఐ ఫౌండేషన్ వితరణగా 10 డిజిటల్ క్లాసులను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ డిజిటల్ క్లాసుల ద్వారా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులువైన పద్దతిలో విద్యను నేర్పించేందుకు వీలుంటుందని వివరించారు. డిజిటల్ క్లాసుల ఏర్పాటును విద్యార్థులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ డిజిటల్ క్లాసుల ఏర్పాటు ద్వారా ఉత్తీర్ణత శాతం మరింత పెరిగే అవకాశాలు ఉంటాయని, కాబట్టి ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. దృశ్యరూపంలో పాఠాలు బోధించడం వల్ల విద్యార్థులకు సులువుగా అర్థమవడం,కష్టమైన పాఠాలు సైతం విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఇటీవల కెపియం స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన క్రీడ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పతకాలు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కుమారస్వామి, యన్అర్ ఐ ఫౌండేషన్ అధ్యక్షులు బయ్యన బాబు, బి. రామకృష్ణ , బండి నాగేశ్వరరావు, అర్ ఐ కామరాజు ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం, ఒకరికి గాయాలు



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

జిల్లాలోని కొల్చారం శివారులో లోతు వాగు ప్రాంతంలో బుధవారం ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు. టీవీఎస్ ఎక్సెల్ వాహనం పై భాచుపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్, కృష్ణ మెదక్ వైపు వెళుండగా కోతులు అడ్డు రావడంతో వాటిని తపించబోయి సైడ్ సేఫ్ రెయిలిన్ ను డీ కొట్టారు. ప్రసాద్ మృతి చెందగా కృష్ణ గాయపడ్డారు. వీరినీ దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించి, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ మహాదేవ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ యాత్రికులకు ట్రావెల్ ఎక్స్పో మేళా-2024

### మంచి తరుణం మించినా దొరకదు ఆలోచించినా.. ఆశాభంగం....

### నూతన సంవత్సరంలో నూతన ప్యాకేజీలతో వచ్చేసింది..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శ్రీ మహాదేవ్ టూర్స్ అండ్ ట్రావెల్స్. డిసెంబర్ 23 నుండి జనవరి 26 వరకు శ్రీ మహాదేవ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ - ట్రావెల్ ఎక్స్పో మేళా - 2024 నిర్వహిస్తోందని యాత్రికులకు తెలియజేయడానికి గర్వపడుతున్నామని సంస్థ నిర్వాహకులు మేనేజింగ్ డైరెక్టర్ సురేంద్ర రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం శ్రీ మహాదేవ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఎక్స్పో మేళాలో బుకింగ్ చేసుకున్నవారికి ఏ సంవత్సరం లేని విధంగా భారీ డిస్కౌంట్ తో రకరకాల ప్యాకేజీలతో మీ ముందుకు వచ్చేసింది తెలుగువారి అభిమాన ట్రావెల్స్ శ్రీ మహాదేవ్ టూర్స్ ట్రావెల్స్. ఈ ట్రావెల్ ఎక్స్ పో లో అడ్వాన్స్ కట్టి బుకింగ్ చేసుకున్న వారు 2024 - డిసెంబర్ 31లోపు మీరు ఎ ప్యాకేజీలకైనా డిస్కౌంట్ సౌకర్యం పొందవచ్చు.. యాత్రల ద్వారా వివిధ ప్రాంతాలలోని క్షేత్రాలను, ముఖ్యమైన ప్రదేశాలను దర్శించుకుని ప్రత్యేక స్థలాలను ఆస్వాదిస్తూ సుఖమైన ప్రయాణం చేసే అవకాశం కల్పించాలనే సంకల్పంతో లక్కీడిప్ ను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. లక్కీ డిప్ ద్వారా బంపర్ డ్రాలో ఎంపికైన మొదటి ఐదుగురు యాత్రికులకు ఉచితంగా దుబాయ్ సింగపూర్, శ్రీలంక, కాశీ, గుజరాత్ యాత్రలు చేసే అవకాశాన్ని కలిపిస్తున్నట్లు తెలిపారు. అందువల్ల యాత్రికులు ఈ ట్రావెల్ ఎక్స్పో 2024 లో బుకింగ్ చేసుకుని భారీ డిస్కౌంట్ పొందడం తో పాటు అడ్వాన్సుగా మీరు చేసుకున్న ప్లాన్ ప్రకారం యాత్రలను దిగ్వి జయంగా పూర్తి చేసుకోగలరని కోరుతున్నామని తెలిపారు. ట్రావెల్ ఎక్స్పో మేళా - 2024 హైదరాబాద్ కూకట్ పల్లిలోని కార్యాలయం నందు సంప్ర దించాలని కోరారు. మావద్ద కాశీ, గుజరాత్, రాజస్తాన్, కర్ణాటక, మహారాష్ట్ర,, తమిళ నాడు, చార్ దామ్, అమర్ నాథ్, ముక్తినాథ్, సిమ్లా- మనాలి, జమ్ము కాశ్మీర్, గ్యాంగ్టక్ - డార్జిలింగ్, పూరీ-కాశీ, గోవా, కేరళ, నైనిటాల్ ముస్సోరి, కైలాస మానసరోవరం, శ్రీలంక, మాల్దీవ్స్, దుబాయ్,యూరప్, వియత్నాం, బాలి, కంబోడియా, అండమాన్ ఇంకా ఎన్నో ఆధ్యాత్మిక, విజ్ఞాన, విహార వ్యక్తిగత యాత్రలకు ట్రావెల్ ఎక్స్పో మేళా 2024 ద్వారా అవకాశం కల్పిస్తున్నామని సంస్థ నిర్వాహకులు తెలిపారు. పెరుగుతున్న యాత్రికుల ఆదరణ కారణంగా శ్రీ మహాదేవ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ నూతన కార్యాలయాన్ని ప్రొద్దుటూరు, కడప జిల్లాలో డిసెంబర్ 23వ తేదిన శ్రీ పెరంబదూరు సూరిబాబు చేతులమీదుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు ఎండి సురేంద్ర రెడ్డి ఈ ఫోన్ నంబర్లతో 9490391100, 7799960220, 7799960210, 7799960217, 7799960218, 7799960215 7799962220 సంప్రదించాలని తెలిపారు.

# ప్రధానోపాధ్యాయుడు సస్పెండ్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలం కొత్త బాద్ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం దూప్య నుసస్పెండ్ చేసినట్లు కామారెడ్డి డీఈవో రాజు తెలిపారు. ఒకటవ తరగతి విద్యార్థి ఫర్హాన్ మంగళవారం పాఠశాల పక్కనే ఉన్న కాలువలో పడి మృతి చెందగా... ఈ ఘటనపై అధికారులు విచారణ చేపట్టారు. విధుల్లో ఉండాల్సిన ప్రధానోపాధ్యాయుడు రిజిస్టర్ లో సంతకం చేసి వేరే గ్రామానికి వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. కాగా.. ప్రాథమిక విచారణ అనంతరం హెచ్ఎం ధూప్యను సస్పెండ్ చేశారు.


# జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు జీడి హన్సీని

### 22 నుండి భువనేశ్వర్(ఒరిస్సా రాష్ట్రం)లో జరిగే జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించాలి

### జాతీయస్థాయి క్రీడాకారిణి జీడి హన్సీని అభినందించిన తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ యండి లక్ష్మీబాయి, వాలీబాల్ కోచ్ అక్బర్ అలీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం





జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో బాగా రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీభాయి ఆకాంక్షించారు. జాతీయస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలకు ఖమ్మం నగరంలోని వివిసి పాఠశాలకు చెందిన జీడి. హాన్సిని ఎన్నిక అయ్యింది. ఖమ్మం మార్కెట్ పర్యవేక్షణకు వచ్చిన మార్కెటింగ్ శాఖ యండి లక్ష్మీబాయిని అదే మార్కెట్ లో పనిచేస్తున్న జీడీ ఉపేందర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన తన కూతురు హాన్సీనితో కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మీబాయి హన్సీని అభినందించారు. అదేవిధంగా మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ వరంగల్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం, ఉద్యోగ సంఘం నాయకులు కిరణ్, నరేష్, వజీర్, ఆంజనేయులు పలువురు ఉద్యోగులు హన్సీని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 22వ తేది నుండి భువనేశ్వర్(ఒరిస్సా రాష్ట్రం)లో జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు జరగనున్నాయి. ఖమ్మం నగరంలోని వివిసి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జీడి హన్సీని ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం వాలీబాల్ శిక్షణ కేంద్రంలోని కోచ్ అక్బర్ అలీ దగ్గర శిక్షణ తీసుకుంటుంది. కోచ్ అక్బర్ అలీ శిక్షణ వల్లనే తాను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యానని విద్యార్థినీ హాన్సీని తెలిపింది. జాతీయస్థాయి పోటీలకు వెళ్తున్న సందర్భంగా వివిసి పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, పిఇటీలు హన్సీనిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

### అసెంబ్లీలో గర్జించిన మదన్ మోహన్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజక వర్గం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు బుదవారం అసెంబ్లీలో గత ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వివరిస్తూ ఉద్యోగులకు సకాలంలో గత ప్రభుత్వం జీతాలు చెల్లించలేదన్నారు. ఇటీవల ఉద్యోగులతో తాను ఎల్లారెడ్డి నియోజక వర్గంలో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు, ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో ఆవేదన వ్యక్తం చేశారని సభా దృష్టికి తీసుకువచ్చారు. సకాలంలో ఈఎంఐలు చెల్లించలేక, పిల్లల చదువులు, ఆర్థిక పరిస్థితి విషమంగా ఏర్పడిందని, వారికి విదేశాలకు పంపలేకపోయారని వివరించారు. మిషన్ భగీరథ నీరు ఎల్లారెడ్డి నియోజక వర్గంలో ఎక్కడ రావడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలలో రెండు గ్యారంటీలు అమలు చేస్తున్నామని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పరిపాలన లోనే రాష్ట్రం సుబిక్షంగా ఉంటుంది

### అభివృద్ధి పేరు తో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు.... జగదీశ్వర్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మేడిపండు లాంటి కేసీఆర్ ప్రభుత్వం డొల్లతనం.గత తొమ్మిదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా తప్పుడులెక్కలు, పిట్టలదొర కబుర్లతో "మేడిపండు"ని చూపిస్తూ, ఇదిగో బంగారుతెలంగాణా, అదిగో బంగారుతెలంగాణా అంటూ అమాయక ప్రజలను, యువతను మభ్యపెట్టుకుంటూ వచ్చారు,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదలతో గత ప్రభుత్వ డొల్లతనమంతా బయటపడింది.గత తొమ్మిదేళ్లుగా చేసిన అక్షరాలా ఏడులక్షల కోట్లకు పైబడి అప్పులు బయటపడ్డాయి.అయినా నేడు అసెంబ్లీలో బీఆరెస్ ముఖ్యనాయకులు సిగ్గులేకుండా నిర్లజ్జగా అడ్డగోలుగా తమ తప్పులను సమర్థించుకునే విధంగా వాదిస్తున్నారు, నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన శ్వేతపత్రంతో బీఆరెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోయేరోజు దాపురించింది, కేసీఆర్ కుటుంబం దేశరాజకీయలలో చరిత్రహీనులుగా మిగలబోతున్నారు.ఇప్పటికే బీఆరెస్ పార్టీ నుండి పోటీచేసి ఓటమిపాలైన చాలామంది తమ నియోజకవర్గాలకు ప్రజల్లోకి వెళ్ళడానికి భయపడుతూ హైదరాబాదులోనే కాలక్షేపం చేస్తున్నారు. రాబోయేరోజులలో బీఆరెస్ వాళ్ళను ప్రజలు యువత రోడ్లమీద పట్టుకుని నిలదీయడం తరిమికొట్టడం, వాళ్ళు ఇన్నాళ్లూ ఆక్రమించిన అక్రమ ఆస్తులను పేదప్రజలు బాధితులు ఆక్రమించడం ఖాయమేనేమో.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 21-12-2023


# ప్రభుత్వం మరో గుడ్ న్యూస్

**కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు చేసుకోవడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది...**

**కొత్త రేషన్ కార్డులకు ఓకే.. ఎప్పటి నుంచి దరఖాస్తు చేసుకోవాలంటే..**

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల కు శుభ వార్త చెప్పింది.ఈ నెల 28వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. వీటిని గ్రామాల్లోనే దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చినట్టు తెలిసింది. డిసెంబర్ 28వ తేదీ నుంచి ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తారని, అందులోనే లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు స్వీకరణతోపాటు, ఇది వరకే ఉన్న రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు, తప్పులు సరిచేయడం వంటి వాటికి కూడా అవకాశం ఇవ్వనుంది. ఇందుకోసం ఈ నెల 28వ తేదీ నుంచి ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించనున్నట్టు తెలిసింది. ఈ గ్రామ సభల్లోనే కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేయడం, పింఛన్ల దరఖాస్తుకూ అవకాశం ఇవ్వడం, హౌజింగ్ పైనా లబ్దిదారుల నిర్ణయం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గాంధీ భవన్‌లో జరిగిన పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో ఇతర అంశాలతోపాటు కొత్త రేషన్ కార్డుల గురించీ మంత్రి ఉత్తమ్ కీలక వివరాలు తెలిపారు.రేషన్ కార్డుల కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఇప్పటికీ సుమారు ఆరు సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ జరగలేదు. ఇప్పటికే లక్షలుగా రేషన్ కార్డు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ రేషన్ కార్డు కేవలం ఆహార సరుకుల కోసమే కాకుండా, ఆరోగ్య శ్రీ, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధికీ కీలకంగా ఉన్నాయి. దీంతో పేదకుటుంబాలైనా రేషన్ కార్డులు లేక ఆ సేవలకు నోచుకోలేకపోతున్నారు. కొన్నేళ్ల తర్వాత వీటి స్వీకరణ ప్రారంభించనున్న నేపథ్యంలో కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయి...

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు వినతి పత్రం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల భూములను కబ్జా చేయడానికి ప్రయివేటు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారన్నారు.శిశు మందిర్ యాజమాన్యం 2018 ఫిబ్రవరిలో రెండు ఎకరాల తప్పుడు లీజు రిజిస్ట్రేషన్ చేయించుకొని భూ కబ్జాలకు పాల్పడుతుందని ఆరోపించారు.శిశు మందిర్ పాఠశాలను వెంటనే ప్రిన్సిపాల్ స్వాధీనం చేసుకొని,కర్షక్ బీ.ఎడ్ కళాశాలను ప్రభుత్వం ఆధీనంలో నడిపించాలని,చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందించిన వారిలో బీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ఎన్ ఆజాద్,ఎన్ఎస్‌యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్,బివిఎం రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విఠల్,టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్,బీసీ విఎస్ జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## పిఆర్టియు చింతకాని మండల అధ్యక్షులుగా రమణారావు, ప్రధాన కార్యదర్శిగా బి. ప్రభాకర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పిఆర్టియు చింతకాని మండలం నూతన కమిటీ ఎన్నుకోబడింది. అధ్యక్షులుగా సిరిపురపు రమణారావు, ప్రధాన కార్యదర్శిగా బి. ప్రభాకర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోత్కూరు మధు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వైవీ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయవృత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కట్టా శేఖర్ రావు, మాజీ చింతకాని మండల అధ్యక్షులు ఉండవల్లి వెంకటేశ్వరరావు, నరసయ్య, తిరుమలాయపాలెం అధ్యక్షులు సుదర్శన్, కర్నాటి శీను , ఎండి రఫీ అహ్మద్,చింతకాని మండల ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుని సన్మానించడం జరిగింది.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో

**అంబటి, రహీముద్దీన్, కర్నాటి,పోటు, వాసిరెడ్డి, మన్మోహన్, మధుసూదన్, సుధారాణిలకు సన్మానం.**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని






పీజీహెచ్ఎం గా ప్రమోషన్ పొందిన అంబటి శాంతయ్య,పి ఆర్ టి యు చింతకాని మండల మాజీ అధ్యక్షులు ఎండి రహీముద్దీన్ ,కర్నాటి శీను, పోటు శ్రీనివాసరావు, వాసిరెడ్డి శ్రీనివాసరావు, మన్మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి సుధారాణి లను పిఆర్టియు చింతకాని మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనైనది .ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సీఎంవో ఎలగందుల రాజశేఖర్ ,జిల్లా అధ్యక్షులుమోత్కూరి మధు,కట్టా శేఖర్ రావు విజయవృత్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వైవి మరియు చింతకాని మండల అధ్యక్ష,కార్యదర్శులు రమణారావు ,ప్రభాకర్ రెడ్డి, మరియు ఎండి రఫీ అహ్మద్ చంద్రశేఖర్,శ్యాంప్రకాష్,విజయ్ భాస్కర్,శివ నారాయణ రెడ్డి, కిషన్ రావు,బాబురావు, ప్రభాకర్, ఎన్వి రమేష్, శామ్యూల్ రాజు మరియు చింతకాని మండల కార్యవర్గ సభ్యులు,ప్రాథమిక సభ్యులు, తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించడమైనది.

## ఉద్యోగినులు క్రచ్చే (పిల్లల సంరక్షణ కేంద్రం) ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం





ఉద్యోగినుల సౌకర్యార్థం నూతన కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన క్రచ్చే (పిల్లల సంరక్షణ కేంద్రం) ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ క్రచే కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్చే కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయమునకు రాగానే సంరక్షణ కేంద్రం క్రచ్చేలో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్థవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లేప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని ఆయన అన్నారు. క్రచే కేంద్రంలో పిల్లల ఆట వస్తువులు, వారి సంరక్షణకు సిబ్బందిని కేటాయించినట్లు ఆయన అన్నారు. క్రచే సిబ్బంది రాణిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

## ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి




టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా గా ఆవిర్భవించిన అనంతరం అభివృద్ధి చేపట్టేందుకు ప్రభుత్వ ఆస్తులు అవసరమని సంబంధిత అధికారులు సంయుక్తంగా సమన్వయంతో పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.బుధవారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ అధికారి రవికిరణ్ తో కలిసి కలెక్టర్ రెవెన్యూ, పోలీస్ అటవిశాఖ అధికారులతో సంయుక్తంగా ప్రభుత్వ భూముల పరిరక్షణకు సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు పరిరక్షించేందుకు మున్సిపాలిటీ, రెవెన్యూ, పోలీస్, అటవీ శాఖలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ హాల్స్, రహదారులు కొరకు సర్వే చేపట్టి సరిహద్దులు ఏర్పాటు చేయాలని సర్వే అధికారులు ఆదేశించారు.ముందుగా ప్రభుత్వ స్థలాన్ని అటవీశాఖ అధికారులు ఫెన్సింగ్ తో ఆధీనం లోకి తీసుకోవాలని సూచించారు. తదనంతరం హద్దులు చేపట్టి స్థలాలను ప్రభుత్వ అవసరాలకు కేటాయించాలన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో అలివేలు డిఎస్పి సత్యనారాయణ ఎఫ్డిఓ కృష్ణమా చారి ఏడి సర్వేయర్ నరసింహమూర్తి ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ ఉపేందర్ ఈ డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కాలభైరవ స్వామివారి 22వ వార్షికోత్సవ వేడుకలు

**కాలభైరవ స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్....**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాలా నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శివ పంచాయాతన సహిత శ్రీ కాలభైరవ స్వామివారి 22వ వార్షికోత్సవ వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలభైరవుని పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని బండి రమేష్ కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి,ఫతేనగర్ డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ కుక్కల రాజు ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఎస్సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మధు మోహన్,ఏ బ్లాక్ ఎస్సి డిపాటిమెంట్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహ,మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్,బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న,జనరల్ సెక్రెటరీ మహేందర్,వైస్ ప్రెసిడెంట్స్ మాదరి శ్రీనివాస్, బాలరాజు ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కూకట్ పల్లి ఇంచార్జిగా బండి రమేష్ ప్రజలకు అండగా ఉంటా

**అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేష్మ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేసిన బండి రమేష్...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రజా సమస్యల పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందుంటానని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బుధవారం మియాపూర్ లోని తన పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జి బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వంతు ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. ఆయన సారధ్యంలో తాము పనిచేసేందుకు ఎంతో గౌరవంగా ఉందని కొనియాడారు అనంతరం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రేష్మ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు రేష్మ కేకును కట్ చేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, అశోక్,రాజశేఖర్ రెడ్డి,వినయ్ ముదిరాజ్, రేష్మ, పఠాన్, ఇమ్రాన్, అక్బర్,నయీమ్, నరసింహ, భారతమ్మ, జ్యోతి,సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ఆర్థిక పునర్నిర్మాణమే లక్ష్యం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మన రాజకీయ ప్రయోజనాలకోసం అధికార పక్షం తెలంగాణను అప్పు ల రాష్ట్రంగా ప్రచారం చేయవద్దని బిఆర్ఎస్ ఎం ఎల్ఎ, మాజీ ఆర్థికశాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు సూచించారు. బుధవారం సభలో ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంపై హరీశ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రూ. 72వేల కోట్లు రైతుబంధు కింద పెట్టుబడి సాయంగా అందించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కీర్తి, పరపతి పెంచామని తెలిపా రు. రాజకీయం కోసం అప్పుల రాష్ట్రంగా ప్రచారం చేయవద్దని చెప్పారు. తెచ్చిన ప్రతి రూపాయి అ ప్పును రాష్ట్ర ఆర్థిక పునర్నిర్మాణానికే చామని చెప్పారు. ప్రతి రూపాయి అప్పుకు వెయ్యి రూపాయల ఆస్తి సమకూర్చి పెట్టామని వివరించారు. తెలంగాణకు ఉన్న రుణాలు దీర్ఘకాలిక రు ణాలని స్పష్టం చేశారు. ఈ రుణాలు అన్నీ పదేళ్ల తర్వాత చెల్లించాల్సినవేనని తెలిపారు. ఈ శ్వేతపత్రం ఒక తప్పుల తడక, అంకెల గారడీ అన్నారు. ఆరు గ్యారంటీల నుంచి తప్పించుకునేందుకు సాకులు వెదుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆర్థిక పరిస్థితి భేషుగ్గా ఉందని, అనేక ప్రభుత్వ సంస్థలు చెప్పాయని తెలిపారు. ఆరోగ్య రంగంలో వ్యయాన్ని ఆరు రెట్లు పెంచామని మాజీ మంత్రి హరీశ్రావు అన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన డబ్బు రూ.లక్ష కోట్ల వరకూ ఆగిపోయిందని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
21-12-2023


# వృద్ధ తల్లిదండ్రులకు బాలవికాస సంస్థ అండదండ

**పండుగ వాతావరణంల వృద్ధులకు బాలవికాస ఆదరణ**

**చెట్టుకు పూసిన పూలు వాడిపోక మానవు: ముఖ్య అతిథులు**

**ఏదో ఒకరోజు మనమూ వృద్ధులమవ్వాల్సిందే**

**అది మరిచిపోవద్దని ప్రతి ఏటా బాలవికాస ఆదరణ కార్యక్రమం**



టైమ్స్ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి:

చెట్టుకు పూసిన పూలు వాడిపోక మానవు. అలాగే, పుట్టిన ప్రతి మనిషిలో వృద్ధాప్యం రాక మానదు. ఇదంతా సృష్టి ధర్మంలో భాగం. ప్రతి ఇంట్లోనూ ముసలివాళ్లుండటం సర్వసాధారణం. అన్ని దశల మాదిరిగానే వృద్ధాప్యం వస్తుంది. ఇది అచ్చం పసితనం మాదిరిగానే ఉంటుంది. కొంటె అల్లరి వీరిలో కనిపిస్తుంది. చిన్న పలకరింపునే వారు కోరుకుంటుంటారు. ఆత్మీయుల కోసం ఎదురు చూస్తుంటారు. మనవలు, మనవరాళ్లతో ఆడుకోవాలని ఉబలాటపడుతుంటారు. అదేదో తప్పయిపోయినట్లు చాలా మంది వారిపై కసురుకుంటుంటారు. ఏదో ఒకరోజు మనమూ వృద్ధులమవ్వాల్సిందే అన్నది మరిచిపోవద్దని చెప్పడానికే ప్రతి ఏటా బాలవికాస ఆధ్వర్యంలో అనాథ వృద్ధుల ఆదరణ దినోత్సవాన్ని సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం క్రాసింగ్ లో బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బెజ్జంకి మాజీ ఎంపీపీ దామోదర్, చర్చి ఫాదర్ ప్రశాంత్, విలాసాగరం సత్యం, సతీష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా మండలాలు బెజ్జంకి, కోహెడ ఇల్లంతకుంట, చిన్నకోడూర్, తిమ్మాపూర్ మండలాల నుండి 40 మంది వృద్ధులు కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా ప్రార్థన గేయంతో ప్రారంభించారు. అనంతరం ఒక్కొక్కరికి ఒక జత నూతన దుస్తువులు, నిత్యావసర సరుకులైన 25 కేజీల బియ్యం, పెసరపప్పు, నూనె, కందిపప్పు, రవ్వ, నాలుగు బట్టల సబ్బులు, నాలుగు సంతూర్ సబ్బులు, ఒక ఇనుప పెట్టె, బిస్కెట్లు, కొబ్బరినూనె, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు, బాలవికాస ప్రతినిధులు మాట్లాడుతూ...ప్రస్తుత సమాజంలో అందరు ఉన్నా ఏకాకుల మాదిరిగా జీవనం సాగిస్తున్నారు. చాలా మంది వృద్ధులని అన్నారు. కొడుకు ఉద్యోగమే కారణంగా కావచ్చు. మామను తండ్రిలా చూసే గుణం కోడలిలో లేకపోవడం కావచ్చు. ఏదైతేనేం.. తమ అందమైన జీవితాన్ని కుమారులు, కుమార్తెల విద్యాబుద్ధులు, పెండ్లిళ్లు, ఉద్యోగాల కోసం వెచ్చిస్తున్నా. మలిదశలో వారు కనీస ఆత్మీయత కూడా అందకోలేని దుస్థితిలో ఉంటున్నారని తెలిపారు. మలిసంధ్యకు చేరి ఆసరాగా లేని వారి వల్లే ఎన్నో వృద్ధాశ్రమాలు వెలుస్తున్నాయని తెలిపారు. ప్రేమ, ఆత్మీయతలు లేని సంసారాల వల్ల, ఉద్యోగాల పేరిట దూరమైపోయిన కొడుకు- కోడళ్ల వల్ల, గృహసంబంధ వివాదాల వల్ల.. దూరంగా ఉండాల్సిన పరిస్థితులు ఎదురవు తున్నాయన్నారు. కారణమేదైనా ఫలితం మాత్రం పండుటాకులైన తల్లిదండ్రుల మీద పడుతున్నదని కుటుంబాల కోసం జీవితాలను ధారపోసిన వృద్ధులను ఎంతో గౌరవంగా కంటికి రెప్పలాగా చూసుకోవడం పిల్లల కర్తవ్యమన్నారు. వృద్ధులు మాట్లాడుతూ.. మా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మాకు సహాయం చేసిన దాతలకు ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం అనంతరం బాలవికాస ప్రతినిధులు వృద్ధులకు భోజనాలు పెట్టడం జరి గింది. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు, సులోచన, అన్న మేరి, సుజాతలు పాల్గొన్నారు.

## రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి అభ్యర్థిని గెలిపించండి

**భువనగిరి గంగపుత్ర సంఘం ఆత్మీయత సమ్మేళనంలో పాల్గొన్న భాజపా జిల్లా అధ్యక్షులు పి.వి శ్యాంసుందర్రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించాలని భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్రీ పి వి శ్యామ్ సుందర్ రావు కోరారు. బుధవారం భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన గంగపుత్ర సంఘం ఆత్మీయత సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీ చలో చూపారని ఆయన తెలిపారన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద మత్స్యకారుల ఆర్థికంగా అభివృద్ధి, అవస్థాపన సౌకర్యాల కల్పన, మార్కెట్ల అభివృద్ధి కోరకు ఉపయోగించు కోవాలని ఆయన కోరారు. చేపల చెరువులు తవ్వు కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు వినియోగించుకోని ఆర్థికంగా బలపడాలని గంగపుత్ర సంఘం పెద్దలను కోరారు. కుల వృత్తిదారులను ప్రోత్సహిస్తు బీసీ ల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న నరేంద్ర మోడీని ఆశీర్వదించి, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం పోతంశెట్టి రవీందర్, నర్ల నర్సింగ్ రావు, పిట్టల అశోక్, రాజశేఖర్ రెడ్డి, గంగపుత్ర కుల పెద్దలు ఎంకర్ల వెంకటేశం, లక్ష్మయ్య, శంకర్, గౌటీ సత్తయ్య, ఎంకర్ల సత్తయ్య, పూస అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే దొంతికి శుభాకాంక్షలు తెలిపిన స్వచ్ఛంద సంస్థల నేతలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



నర్సంపేట డివిజన్ తెలంగాణ స్వచ్ఛంద సంస్థల నేతలు బుదవారం నూతన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి, శాలువాలతో, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ... స్వచ్ఛంద సంస్థలు చేసే కార్యక్రమాలకు నా సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. స్వచ్ఛందసంస్థలు సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు గిరిగాని సుదర్శన్, ఉపాధ్యక్షులుఎర్రబోయిన రాజశేఖర్, కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, లీడ్ ఫౌండేషన్ బాధ్యుడు కాసుల రవికుమార్, స్వేచ్ఛ శ్రీ బాధ్యులు మైసా వసంత, వినియోగదారుల మండలి బాధ్యుడు ఈగ సత్యనారాయణ, నగెల్లి సారంగం, సంస్థ ల సభ్యులు కాసుల వెంకట చారి, రాము సేవక్, తక్కెళ్లపెల్లి రవీందర్, వేముల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మితిమీరిన మాచారెడ్డి ఎంపిపి ఆగడాలు

**మైనింగ్ పై అధికారులకు ఫిర్యాదు చేసారని దాడి**








టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

పాల్వంచ మండలం మంథనిదేవుని పల్లి గ్రామానికి చెందిన మంథని రాజు ఇంటిపై మాచారెడ్డి ఎంపిపి నర్సింగరావు తన అనుచరులతో దాడి చేయించారు.తన పంట పొలం వద్ద కేబుల్ వైర్లు కట్ చేసి, పంపు మోటార్లను ధ్వంసం చేసి,అతని ఇంటిపై దాడి చేసి, అతని మోటార్ సైకిల్ ధ్వంసం చేయడంతో పాటు అతని ఇంటికి బయటి నుండి గడియ పెట్టి నానా హంగామా చేశారు. పిర్యాదు ను వెనక్కి తీసుకోకపోతే నిన్ను ఇంట్లో వేసి తగలబెడతామని హెచ్చరించారు.బుధవారం పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు రమేశ్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, అతన్ని తీసుకువెళ్లి, ప్రాణహాని ఉందని పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఎంపీపీ నర్సింగ్ రావు ద్వారా రాజుకు ప్రాణహాని ఉందని ఆయనకు రక్షణ కల్పించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల దౌర్జన్యానికి పోలీసులు ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకోకుంటే రేపటి నుండి గ్రామస్తులతో కలిసి ఇట్టి విషయాన్ని మాజీ మంత్రి షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి, అతనిని శిక్షించే వరకు పోరాటం చేస్తామని, వెంటనే అతని క్వారీని సీజ్ చేయాలని కోరారు.

## తప్పుల తడకగా ఆర్థిక శ్వేతపత్రం

(మొదటి పేజీ తరువాయి)..



డెడ్ టు రెవెన్యూ రిసిప్ట్‌ను చూపించారని ఆరోపించారు. కరోనా సంవత్సరాన్ని తీసుకుని దాని ప్రకారం చూపించే ప్రయత్నం చేశారని తెలిపారు. రాష్ట్రానికి జీఎస్టీ పరిహారం చెల్లింపు, 14,15 ఫైనాన్స్ కమిషన్ల ద్వారా రావాల్సిన నిధుల విషయంలోనూ తెలంగాణకు కేంద్రం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఆర్‌బీఐ లెక్కల ప్రకారం జీఎస్‌డీపీ రేషియో ప్రకారం అతి తక్కువ అప్పులు తీసుకున్న రాష్ట్రాల్లో కింది నుంచి తెలంగాణ ఐదో స్థానంలో ఉందని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్ల కాలంలో రూ. 3,36,916 కోట్ల అప్పును చూపారనీ, కానీ భవిష్యత్ తరాల కోసం సృష్టించిన ఆస్తుల వివరాలు వెల్లడించలేదన్నారు.ఈ సందర్భంగా తమ ప్రభుత్వ హయాంలో ఆయా శాఖలకు కేటాయించిన బడ్జెట్ లెక్కలు, మూలధన పెట్టుబడి సౌకర్యాలను వెల్లడించారు. 'మాతో పనిచేసిన అధికారులే ఇప్పుడు మీ దగ్గరా ఉన్నారు. ఎఫ్ఆర్‌బీఎమ్‌కు లోబడే రుణాలు తీసుకున్నామన్నారు. అప్పులే కావాలనుకుంటే కేంద్రం ప్రతిపాదించిన విద్యుత్ నిబంధనలు అమలు చేసి రూ.35వేల కోట్లు తెచ్చుకొనేవాళ్లం. కానీ రైతుల బోర్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూలు చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనల్ని ఇదే అసెంబ్లీ సాక్షిగా తిరస్కరించి, రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలకే పెద్దపీట వేశాం' అని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హరీశ్‌రావు వ్యాఖ్యల్ని తీవ్రంగా తప్పుపట్టారు. కేంద్రం ఎక్కడా రైతుల నుంచి బిల్లులు వసూలు చేయమని చెప్పలేదనీ, అప్పుడు తాను పార్లమెంటులో ఆ కమిటీ సభ్యుడిగా ఉన్నానని చెప్పారు. ఒకే అబద్ధాన్ని వందసార్లు వల్లెవేస్తే వాస్తవం కాబోదని అన్నారు. దీనిపై మంత్రికీ, హరీశ్‌రావుకు మధ్య స్వల్ప వాగ్వివాదం జరిగింది. అప్పుల పరిణామాన్ని ఎక్కువ చేసి చూపేందుకు కార్పొరేషన్ల అప్పుల్ని కూడా రాష్ట్ర అప్పులుగా చూపించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు జోక్యం చేసుకొని 'ఇరిగేషన్ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ కోసం తీసుకున్న రుణాలను ప్రజల నుంచి బిల్లులు వసూలు చేసి కడతారా? లేక ప్రభుత్వం చెల్లిస్తుందా? తప్పుల్ని సమర్థించుకొనేందుకు సాంకేతికంగా మాట్లాడొద్దు. వాస్తవాలు చెప్పండి' అని అన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ సంపాదించిన ఆస్తుల్ని చూపకుండా, కేవలం అప్పులు మాత్రమే చూపిస్తున్నారని చెప్పారు. ఆ సమయంలో మరో మంత్రి కొండా సురేఖ జోక్యం చేసుకొని 'వరంగల్‌లో పురాతన జైలును కూలగొట్టి అక్కడ ఆస్పత్రి కట్టడం, బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి, కొత్త భవనం కొట్టడం ఇవేనా మీరు సంపాదించిన ఆస్తులు. ఉన్న ఆస్తుల్ని ధ్వంసం చేసి, కమిషన్ల కోసం అక్కడే కొత్త నిర్మాణాలు చేపట్టారు' అని తీవ్రంగా విమర్శించారు. 'ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో కలిసి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ భోజనం చేస్తారు. ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తే, ఆయనతోపాటు ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు ఉండాలి. అలా కాకుండా మంత్రి కేటీఆర్ అక్కడ ఉంటారు. వాళ్లేదో అభివృద్ధి గురించి మాట్లాడుకున్నారంటూ, ఆంధ్రప్రదేశ్ దోపిడీ చేస్తుందని బయటకు వచ్చి మీడియాకు చెప్తారు. ఇదేనా మీరు కూడబెట్టిన ఆస్తులు అని అడిగారు.

### హరీశ్, కేటీఆర్ ఆలింగనం

శ్వేతపత్రంపై బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు ప్రసంగం పూర్తికాగానే మాజీ మంత్రి కే తారకరామారావు ఆయన్ని ఆలింగనం చేసుకున్నారు. బాగా మాట్లాడారు అని ప్రశంసించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు పెద్దగా నవ్వారు. 'మీకేమైంది' అంటూ కేటీఆర్ కాంగ్రెస్ సభ్యుల్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం కనిపించింది.

### హరీశ్‌వ్యాఖ్యలపై అభ్యంతరం

రాష్ట్ర అధికారులతో కాకుండా వేరేవాళ్లతో శ్వేతపత్రం తయారు చేయించారన్న మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఖండించారు. నిరాధార, సత్యదూర మాటలు చెప్పి సభను పక్కదోవ పట్టించొద్దని సూచించారు. ఎవరో ప్రిపేర్ చేశారనే మాటల్ని విత్‌డ్రా చేసుకోవాలని కోరారు. అయినా, హరీశ్‌రావు వెనక్కి తగ్గలేదు. మరో సందర్భంలో పొన్నం ప్రభాకర్ జోక్యం చేసుకుంటూ..ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. ఏరోజుకారోజు వచ్చే ఆదాయంతో ప్రభుత్వాన్ని నెట్టుకురావాల్సిన పరిస్థితి ఉందని సభకు వివరించారు. గత ప్రభుత్వం గురుకులాల్లో విద్యార్థులకు 1.25, లక్షలు ఖర్చు చేశామని చూపెట్టడం శుద్ధ అబద్ధం అని అన్నారు.

## అప్పుల కుప్ప

(మొదటి పేజీ తరువాయి)..



కారణంగా ప్రభుత్వం చెల్లించే అసలు, వడ్డీ చెల్లింపులు కూడా పెరిగాయని శ్వేతపత్రంలో విశ్లేషించారు. భారీ మూల ధన వ్యయంతో ప్రతిష్టాత్మక మౌలిక సదుపాయాల కల్పన కార్యక్రమాన్ని గత సర్కారు చేపట్టిందని విశదీకరించారు. ఆయా పనుల వివరాలు, ఇప్పటి వరకూ చేసిన ఖర్చులు, చేయాల్సిన చెల్లింపుల గురించి సవివరంగా పేర్కొన్నారు. వనరుల లభ్యత, వ్యయాల మధ్య భారీ వ్యత్యాసం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం%ా% రిజర్వ్ బ్యాంక్ స్వల్పకాలిక రుణాలపై ఆధారపడిందని ఆ పత్రంలో పేర్కొన్నారు. రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు విషయాల్లో ప్రభుత్వ పని తీరు, విద్య, ఆరోగ్యం వంటి ముఖ్యమైన రంగాలపై వ్యయ వివరాలను, వాస్తవ పరిస్థితులను పేర్కొన్నారు.

### వడ్డీ భారం తడిసి మోపెడు

ప్రభుత్వం ఇచ్చిన మొత్తం గ్యారెంటీల్లో 95 శాతం రుణాలను పొందిన మొదటి ఐదు (కాళేశ్వరం, మిషన్ భగీరథ, రాష్ట్ర నీటి వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) కార్పొరేషన్లు చెల్లించే సగటు వడ్డీ రేటు 8.93 శాతం నుంచి 10.49 శాతంగా ఉంది. బహిరంగ మార్కెట్ రుణాల సగటు వడ్డీ రేటు 7.63 శాతంతో పోల్చినప్పుడు ఇది చాలా ఎక్కువని శ్వేతపత్రంలో పేర్కొన్నారు. ఆయా కార్పొరేషన్లకు సొంతంగా చెప్పుకోదగ్గ ఆదాయ వనరులు లేనందువల్ల, ప్రభుత్వమే అధిక వడ్డీ భారాన్ని భరించాల్సి వస్తుందని తెలిపారు. దీని వల్ల రాష్ట్ర ఆర్థిక స్థితి గతుల మీద ప్రతికూల భారం పడుతోందని వివరించారు.

### మూడింతలు పెరిగిన జీతాలు, పెన్షన్ల వ్యయం

మరోవైపు జీతాలు, పెన్షన్ల వ్యయం 2014-15లో రూ.17,130 కోట్లు ఉండగా, 2021-22 నాటికి వాటి వ్యయం రూ.48,809 కోట్లకు పెరిగిందని శ్వేతపత్రంలో పేర్కొన్నారు. దాదాపు మూడు రెట్లు ఈ వ్యయం పెరిగిందంటూ విశదీకరించారు. ఈ కాంపోనెంట్లు మొత్తం రాష్ట్ర రాబడిలో 38 శాతం వాటాను కలిగున్నాయి. రాబోయే వేతన సవరణ సంఘం సిఫారసులు, ఖాళీల భర్తీ, డియర్‌నెస్ అలవెన్సు (డీఏ) బకాయిల చెల్లింపుతో ఇది మరింత పెరగనుందని అంచనా వేశారు.

## బాధ్యులను శిక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)..

ఉందనీ, కార్పొరేషన్‌ని కేవలం ధాన్యం కొనుగోలుకే పరిమితం చేశారని అన్నారు. సబ్సీడి బియ్యం ఇవ్వకపోవడమే అప్పులకు కారణమని చెప్పారు. రూ.11,500 కోట్ల నష్టాలు సైతం ఉన్నాయని వివరించారు. అప్పులకు రూ. 3000 కోట్లను వడ్డీ కట్టాల్సి వస్తున్నదన్నారు. రూ.22 వేల కోట్ల ధాన్యాన్ని రైస్‌మిల్లర్ల దగ్గర ఎలాంటి భద్రతా లేకుండా ఉంచారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌గౌడ్ చర్చలో పాల్గొన్నారు. ఒకానొక సమయంలో చర్చలోకి సీఎం రేవంత్‌రెడ్డి సైతం వచ్చారు. శ్వేతపత్రంపై మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను విమర్శించారు. అలవికాని అప్పులు చేశారని చెప్పారు. అప్పులకు వడ్డీలు కట్టడానికి మళ్లీ అప్పులు చేశారని చెప్పారు. అప్పులు రూ. 72 వేల కోట్ల నుంచి రూ. 6.71 లక్షల కోట్లకు చేరాయని అన్నారు. ప్రపంచబ్యాంకు నుంచేగాక వాణిజ్య బ్యాంకుల నుంచీ కూడా తెచ్చారని చెప్పారు. రాష్ట్ర ప్రజలమీద పెద్దభారం మోపారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోకుండా అభాండాలు వేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. అనంతరం అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ శ్వేతపత్రం పేరుతో తెలంగాణపై చెడ్డ ప్రభావం పడేలా చేయకూడదని అన్నారు. ఆర్‌బీఐ లెక్కలు నమ్మాలా ? రాష్ట్ర బడ్జెట్ లెక్కలను నమ్మాలా ? కాగ్ లెక్కలను నమ్మాలా ? అని ప్రశ్నించారు. అధికారులు తప్పుడు లెక్కలు ఇచ్చారని గుర్తు చేశారు. వారిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అభివృద్ధికోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అన్ని మతాలకు న్యాయం జరిగేలా పరిపాలన ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ కర్నాటకకు సంబంధించి ఆ రాష్ట్ర బడ్జెట్ లెక్కలను మాత్రమే పత్రంలో పేర్కొన్నట్టు చెప్పారు. అంతకుముందు అక్బరుద్దీన్ అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీధర్‌బాబు సమాధానమిస్తూ రాష్ట్రం పరువు తీయడానికి తాము శ్వేతపత్రం ప్రకటించలేదన్నారు. గత పదేండ్ల ప్రొగ్రెస్ రిపోర్టు మాత్రమే ఇచ్చామని అన్నారు. అప్పులు చేయడం ప్రభుత్వాలకు సాధారణమేననీ, కాని తెచ్చిన అప్పులను ఎలా ఖర్చుపెట్టామనేది ముఖ్యమని వ్యాఖ్యానించారు. సభ్యులకు నిబంధనల మేరకే సమయాన్ని కేటాయిస్తున్నామన్నారు. చర్చలోకి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ కచ్చితంగా వందరోజుల్లో ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని అన్నారు. కేంద్రంలోని బీజేపీ విదేశాల నుంచి నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో రూ. 15 లక్షలు వేసిందా ? అని ప్రశ్నించారు. ప్రజాసమస్యలపైప్రశ్నిస్తే ఎంపీలను సస్పెండ్ చేసిందనీ, ప్రజాస్వామ్యం ఎక్కడుందని అన్నారు. పదేండ్ల కాలంలో పరిస్థితి దిగజారిందని చెప్పారు. సిలిండర్ బరువును బీజేపీ ప్రభుత్వం మోస్తుందా అని కూడా అడిగారు. పార్లమెంటుపై దాడి చేస్తే మోడీ సర్కారు ఏంచేయలేకపోయిందనీ, ప్రశ్నిస్తే సభ్యులను సస్పెండ్ చేసిందని గుర్తు చేశారు.





# నూతన ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**విద్యార్థులందరికి ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలి**

**విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని అధ్యయనం చేయాలి**

**పిడిఎస్‌యు జాతీయనేత నాగేశ్వరావు**

**పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ**

**పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి అజాద్**

టైమ్స్‌ఆఫ్ వార్త-బ్యూరో ప్రతినిధి:




హైదరాబాద్‌లోని మార్క్స్ భవన్ పిడిఎస్‌యు రాష్ట్ర కార్యాలయంలో పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ సమావేశాలు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు జాతీయ నేత ఎస్.నాగేశ్వరావు, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజాద్‌లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి పేదలు, బడుగు బలహీన వర్గాల విద్యాను కాపాడాలని, విద్యార్థులందరికి ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. విద్యార్థులు అందరూ కూడా తమ అకాడమిక్ చదువుతో పాటు సమాజాన్ని కూడా అర్థం చేసుకోవాలనీ, నేటి విద్యార్థులు అనేక రకాల మత్తు పానీయాల వైపు కాకుండా మంచి సమాజం కోసం ఆలోచన చేయాలన్నారు. ఎందుకంటే చరిత్రలో ఏ పోరాటం చూసిన విద్యార్థులే ముందు వరుసలో ఉండి నడిపించారని గుర్తు చేశారు. అంతే కాదు విద్యార్థి దశలో దేశం కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసిన భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, లాంటి మహనీయుల స్ఫూర్తితో పోరాడితే విజయం ఎప్పుడు విద్యార్థులదే అని అన్నారు. ఆశయాల బాటలో నడవాలి. అదేవిధంగా భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. నీళ్ళు, నిధులు నియామకాల కోసం అనేకమంది విద్యార్థులు ప్రాణత్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకుంటే ఆశించిన ఆశయాలు ఏమి నెరవేరలేదన్నారు. అందు కోసం ప్రజలు, నిరుద్యోగులు ఏకమై బిఆర్ఎస్ ప్రభుత్వాన్నీ ఓడగొట్టడం జరిగిందన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విద్యార్థులకు రావల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్, మెస్ చార్జీలు సకాలంలో ఇవ్వకపోతే పోరటం తప్పదని అన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రైవేటీకరణ సుడిగుండములోకి నెట్టి, విద్య రంగంలో ఖాళీలను భర్తీ చేయకుండా, సరైన మౌలిక వసతులు కల్పించకుండా, కేవలం పిల్లలు రావడం లేదు అనే సాకుతో వేల సంఖ్యలో పాఠశాలలను మూసివేసింది అన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్య రంగంలోని ఖాళీలను భర్తీ చేసి, అందరికీ ఉచిత నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, పృథ్వి, అనిల్, భాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు సంధ్య, నరేందర్, ప్రవీణ్, ప్రవీణ్ రాష్ట్ర నాయకులు సుమంత్, సీతారాం, రాకేష్, మహేందర్, అషుర్, గణేష్, అజయ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు చేయూతనిస్తా













(మొదటి పేజీ తరువాయి)..

జిల్లా కలెక్టర్ హను మంతు కే. జండగే,రెడ్డి లు రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా రాష్ట్రపతి పోచంపల్లిలోని శ్రీ రంజన్ సిల్క్ ఇండస్ట్రీ ప్రొడక్షన్ కంట్రోల్ యూనిట్స్‌లను సందర్శించి వారి పని నేర్పరితన్నాన్ని అడిగి తెలుసుకున్నారు. తదనంతరం తెలంగాణ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన పేవిలియన్ థీమ్ సందర్శించి నూలు నుండి వస్త్ర ఉత్పత్తి పరిణామక్రమాన్ని తెలియజేసే చేనేత స్టాళ్లను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆచార్య వినోబా భావే చిత్రపటానికి రాష్ట్రపతి పూలమాల వేసి అక్కడ ఏర్పాటు చేసిన వినోబా భావే ఫోటో ఎగ్జిబిషను తిలకించారు. మహిళలు చరఖాలతో నూలు వడకడాన్ని రాష్ట్రపతి పరిశీలించారు. అనంతరం సభా వేదికలో పాల్గొన్న రాష్ట్రపతి మాట్లాడుతూ తెలంగాణలోని పోచంపల్లి వరంగల్ గద్వాల నారాయణపేట సిద్దిపేట ప్రాంతాలలో చేనేత వస్త్రాల ఉత్పత్తికి ప్రత్యేక స్థానం ఉందని ఆమె కొనియాడారు. ఈ ప్రాంతాలలో నేసిన వస్త్రాలు ప్రపంచంలో ప్రఖ్యాతి పొందటమే కాకుండా ఇక్కడి చేనేత వస్త్రాలకు ఐజి ట్యాగ్ రావడం అభినందనీయమన్నారు. చేనేత రంగంలో నిత్యం జరుగుతున్న కృషి, చేనేత కళలను వరసత్వంగా భావించి ఇతర రాష్ట్రాల నేతన్నలకు అందియాలని రాష్ట్రపతి కోరారు. చేనేతరంగం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రోత్సాహకరంగా ఉంటుందని 35 లక్షల మంది నేతన్నలకు ఉపాధి కల్పిస్తుందని రాష్ట్రపతి వివరించారు. సాంస్కృతిక పరంపర పరిరక్షణలో మన ప్రాచీన చేనేత కళలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. అంతేగాక నేటి ఆధునిక యుగంలో చేనేత కళలు అంతరించిపోకుండా సజీవంగా ఉంచేందుకు, అంతేగాక ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న శాస్త్ర సాంకేతిక రంగాలలో నేతన్నలకు ఆధునిక శిక్షణ ఇస్తూ ముందుకు తీసుకెళ్లాలని ఆమె సంబంధిత అధికారులతో కోరారు. చేనేత రంగంలో కృషి చేస్తున్న అవార్డు గ్రహీతలు భోగ సరస్వతి, లోక శ్యామ్ కుమార్, కూరపాటి వెంకటేశం చేనేత రంగం పట్ల తమ అనుభవాలను రాష్ట్రపతితో పాలు పంచుకున్నారు. అంతేగాక ఈరోజు పోచంపల్లి నేతన్నలకు కలుసుకోవడమే గాక, మీమధ్యలోకి ఇలా రావడం చాలా సంతోషంగా ఉందని, చేనేత రంగం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రోత్సాహకారంగా ఉందని తెలిపారు. ఇది భారతీయ సంస్కృత, చేనేత రంగంలో కొత్త ఒరవడికి కృషి చేస్తున్న మీ అందరికీ అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. చేనేత రంగంలో ప్రభుత్వాపు చేస్తున్న కృషికి అండగా ఉండాలని అన్నారు. చేనేత రంగంలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రపతి స్వరాష్ట్రం నుండి తన వెంట వచ్చిన కొంత మందిని ఇక్కడికి తీసుకువచ్చి చేనేత రంగంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న గుర్తింపు తో పాటు వారి తీరును అడిగి,పరిశీలించడం జరుగుతుందని అన్నారు. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వాలు అందిస్తున్న అని సౌకర్యాలు వాడుకొని ఈ ప్రాంత ప్రజలు విద్యార్థిని విద్యార్థులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పోచంపల్లి చేనేత కార్మికులు ఇచ్చిన సలహాలను పరిగణనలోకి తీసుకుంటాననీ. పోచంపల్లి ప్రాంత అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

## బోనకల్ మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రలో పనిచేస్తున్న పత్రికా విలేకరులు సమావేశం అయ్యారు. సమావేశంలో మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా దేగల వేలాద్రి (ప్రజా జ్యోతి ),కార్యదర్శిగా భూక్య శ్రీనివాసరావు(కెరటం),గౌరవ అధ్యక్షుడిగా బానోత్ శ్రీనివాసరావు (నేటి శుభోదయం) వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్.కె నాగుల్ మీరా (బడే) టైమ్స్ ఆఫ్ వార్త) కోశాధికారిగా షేక్ బాజీ షరీఫ్ (ఆదాబ్ హైదరాబాద్) ఉపాధ్యక్షులుగా మందా సత్యనందం(ప్రజావాణి),యార్లగడ్డ శ్రీనివాసరావు(జనంసాక్షి),సహాయ కార్యదర్శిలుగా వెంగళ గౌతం (నిజం),ఎస్కే పెంటు సాహెబ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే సభ్యులుగా మరసకట్ల సంజీవరావు (పోలీస్ నిఘ ),ఎస్.కె మదర్ సాహెబ్ (జన సముద్రం ), మాగి ముఖేష్ (ప్రజా గొంతుక) టి.రమేష్ (ప్రజావాక్యం),ఎన్ రాజశేఖర్ (అక్షరం) ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ అందరం సమిష్టిగా కలిసిమెలసి ప్రెస్ క్లబ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో మండలంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆస్తుల చిట్టా..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బిఆర్ఎస్ ఒక డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. కెసిఆర్ పా లనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని ప్రజలకు చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు చెక్ పెట్టేలా కెసిఆర్ హయాంలో సృష్టించిన ఆ స్తుల జాబితాను డాక్యుమెంట్‌గా రూపొందించి బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసింది. ఈ డాక్యుమెంట్‌లో కెసిఆర్ హయాంలో సృష్టించిన ఆస్తుల జాబితాను వెల్లడించింది. కెసిఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని ప్రజలకు చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు బుధవారం అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చే సింది. ప్రభుత్వ శ్వేతపత్రానికి ధీటుగా కౌంటర్ ఇచ్చేలా బిఆర్ఎస్ కెసిఆర్ పాలనలో జరిగిన ఆర్థిక ప్రగతి వివరిస్తూ డాక్యుమెంట్ విడుదల చేసింది.

### పదేళ్లలో సృష్టించిన తెలంగాణ ఆస్తులు

రాష్ట్రంలో 10జిల్లాలను 33 జిల్లాలకు పెంపొందించి, 30 జిల్లాల్లో రూ.1649.62 కోట్ల వ్యయంతో జిల్లా కలెక్టరేట్ భవనాలు నిర్మించగా, అందులో ఇప్పటికే 25 భవనాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నాటికి ఆర్ అండ్ బి రోడ్లు 24,245 కిలో మీటర్లు ఉండగా, ప్ర స్తుతం 32,717 కిలో మీటర్లు ఉంది.పదేళ్లలో రాష్ట్రంలో 8,578 కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు వేశారు. అందులో రెండు లేన్ల రోడ్లు 8,218 కిలో మీటర్లు ఉండగా, నాలుగు లేన్ల రోడ్లు 321 కిలోమీటర్లు, ఆరు లేన్ల రోడ్లు 39 కిలో మీటర్లు ఉన్నాయి. కొత్తగా 382 బ్రిడ్జిలు నిర్మించారు.2014కు ముందు చెత్త సేకరణ వాహనాలు 2,548 ఉండగా, ప్రస్తుతం 4,713 వాహనాలు ఉన్నా యి. రోజువారీ చెత్త సేకరణ 2014లో రోజుకు 2675 టన్నులు ఉండగా, ప్రస్తుతం 4356 టన్నులకు చేరింది.

### 1022కు పెరిగిన గురుకులాలు

2014కు ముందు రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనా ర్టీ, జనరల్ గురుకులాలు మొత్తం 293 ఉండగా, పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల విద్యాలయాలను 1022కు పెంచింది. మన ఊరు మన బడి పథకం కింద మూడు విడతల్లో 1240 బడుల నిర్మాణం చేపట్టగా, అం దులో మొదటి విడతలో రూ.3497.62 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ పనులు చేపట్టారు. ఈ పథకం కింద మొత్తం 7289.54 కోట్లు ఖర్చు చేయగా, 23,37, 654 మంది విద్యార్థులు లబ్ధిపొందారు. అలాగే 1521 బడుల్లో సౌరవిద్యుత్ వినియోగం అందుబాటులోకి తె చ్చారు. గంభీనరావుపేటలో తొలి కెజి టు పిజి క్యాంపస్ ఏర్పాటు చేశారు. అందులో 70 గదులు నిర్మించి, 3500 మంది విద్యార్థులు చదువుకునేలా ఏర్పాట్లు చేశారు. 250 మందికి సరిపడేలా అంగన్‌వాడీ కేంద్రం, వెయ్యి మంది ఒకేసారి కూర్చునేలా డైనింగ్ హాలు నిర్మించారు.

### పదేళ్లలో పారిశ్రామిక విప్లవం

2014కు ముందు రాష్ట్రంలో సుమారు 12 వేల పరిశ్రమలు ఉండగా, పారిశ్రామిక రంగానికి అప్పటి ప్రభు త్వం రూ.300 కోట్లు కేయించింది. అప్పటి ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు రూ.200 కోట్లు కేటాయించగా, సగటున 5 గంటల విద్యుత్ సరఫరా అయ్యేది. కరెంట్ లేక సుమారు 10 వేల పరిశ్రమలు మూతబడ్డాయి. పారిశ్రామిక రంగంలో 6,64,000 మంది ఉపాధి పొందారు. 2014 తర్వాత కొత్తగా 23 వేల పరిశ్రమలు ఏర్పాటు కాగా, 2023 24 ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమలకు ప్ర భుత్వం రూ.5 వేల కోట్లు కేటాయించింది. తొమ్మిదిన్నరేళ్లలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.9,500 కో ట్లు ప్రోత్సాహకాలు అందించడంతో పాటు 24 గంటల విద్యుత్ సరఫరా చేసింది. బిఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో కరెంట్ లేక ఒక్క పరిశ్రమ కూడా మూతపడలేదు. పరిశ్రమల ద్వారా 17.17 లక్షల మంది ఉపాధి పొం దారు. ఇప్పటివరకు రాష్ట్రానికి రూ.2.65 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ఎస్‌సి పారిశ్రామికవేత్తలకు బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.1,400 కోట్ల ప్రోత్సాహకాలు అందజేసింది. పరిశ్రమల కోసం ప్రభుత్వం 1.45 లక్షల ఎకరాల భూమి నిర్ధారించగా, ఇప్పటివరకు 28 వేల ఎకరాలను కేటాయించింది. 2014 తర్వాత 3.3 లక్షల కోట్లకు పైగా రాష్ట్రానికి పెట్టుబడులు రాగా, ఈ పరిశ్రమల ద్వారా 22.5 లక్షల మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాయి. తొమ్మిదిన్నరేళ్లలో 334 చిన్న పరిశ్రమలను పునరుద్ధరించగా, 10.400 ఎకరాల్లో అతిపెద్ద ఫార్మా క్లస్టర్‌ను ఏర్పాటు చేశారు.

### ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు

తొమ్మిదిన్నరేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆరోగ్య రంగంలో వి ప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి.2014కు ముందు 17400 పడకలు ఉండగా, 2023 నాటికి రెట్టిం పై పడకలు 34 వేలకు చేరుకున్నాయి. 1400 ఉన్న ఆక్సిజన్ బెడ్లను 30 రెట్లు పెంచి 34 వేలకు బిఆర్ఎస్ ప్ర భుత్వం పెంచింది.ఐదు ఉన్న ఐసియు కేంద్రాలు, 16 రె ట్లు పెరిగి 80కి చేరాయి. 2014కు ముందు 28 ఉన్న బ్ల డ్ బ్యాంకులు, రెట్టింపై 56కు పెరిగాయి. మూడు ఉన్న డయాలసిస్ కేంద్రాలు 82కు పెరగగా, బస్తీ ప్రజలకు వై ద్య సేవలు అందించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం 500 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌నగరం నలుదిక్కులా అల్వాల్,ఎర్రగడ్డ, గడ్డిఅన్నారం వెయ్యి పడకలతో టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం చేపట్టగా, గచ్చిబౌలిలో 1261 పడకలతో టిమ్స్ ఆసుపత్రిని అప్పటిప్ర భు త్వం ఏర్పాటుచేసింది.నిమ్స్ఆసుపత్రిని రూ.1571 కోట్లు వెచ్చించి, 2 వేల పడకలకు పెంచేందుకు ఇప్పటికే శంకుస్థాపన చేయగా, ప్రస్తుతం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. వరంగల్‌లో రూ.3779 కోట్ల నిర్మాణ వ్యయంతో 2 వేల పడకలతో 15 ఎకరాలలో 24 అంతస్తుల్లో వరంగల్ స్సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. 2014కు ముందు మూడు మెడికల్ కాలేజీలు ఉండగా, 2023 నాటికి ప్రభుత్వ మెడికల్ కాలేజీలు 33కు చేరాయి. 2014కు ముందు 2850 ఎంబిబిఎస్ సీట్లు ఉం డగా, 2023లో 8515కు పెరిగాయి. అందులో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 850 సీట్లు ఉం డగా,2023లో 3915కు పెరిగాయి.అదేవిధంగా 2014 కు ముందు 1183 పిజి సీట్లు ఉండగా,బిఆర్ఎస్ ప్రభు త్వం 2023 నాటికి మెడికల్ పిజి సీట్లను 2890కు పెంచింది. అందులో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 515 పిజి సీట్లు ఉండగా, 2023 నాటికి 1320కి పెరిగాయి.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066